RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 64 శుక్రవారం 17 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

## "తెలంగాణ స్టేట్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ " లోగో ఆవిష్కరించిన సీఎం రేవంత్



- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, అధికారులు లోగో ఆవిష్కరణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లెయింట్ అథారిటీకి సంబంధించి రూపొందించిన ప్రత్యేక వెబ్ సైట్‌ను, లోగోను ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో "తెలంగాణ స్టేట్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ " వెబ్ సైట్, లోగోను సీఎం రేవంత్ రెడ్డి, అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హోం శాఖ స్పెషల్ సీఎస్ సీవీ ఆనంద్, రవి గుప్త, ఇంటలిజెన్స్ విజయ్ కుమార్,చైర్మన్ రిటైర్డ్ జస్టిస్ శివ శంకర్ రావుతో పాటు ఇతర సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. - మిగతా 2 లో

## బీసీ రిజర్వేషన్లు, ఎన్నికలపై సుప్రీం తీర్పుతో ప్లాన్ మార్చిన సీఎం రేవంత్!

- బీసీ రిజర్వేషన్ల పై సుప్రీం సంచలన తీర్పు
- తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో పైన హైకోర్టు ఇచ్చిన స్టే పై సుప్రీంను ఆశ్రయించిన ప్రభుత్వం
- ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీంకోర్టువేత
- 50 శాతానికి లోబడి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని సూచన
- మెట్రో, రైతు భరోసాతో పాటుగా బీసీ రిజర్వేషన్లు.. స్థానిక ఎన్నికల పై కీలక నిర్ణయానికి సీఎం రేవంత్ సిద్ధమయ్యారు



బీసీ రిజర్వేషన్ల పై సుప్రీం సంచలన తీర్పు ఇచ్చింది. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో పైన హైకోర్టు ఇచ్చిన స్టే పై ప్రభుత్వం సుప్రీంను ఆశ్రయించింది. కాగా, ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీంకోర్టు కొట్టేసింది. హైకోర్టులో విచారణ సాగుతుందని స్పష్టం చేసింది. 50 శాతానికి లోబడి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని సూచించింది. దీంతో.. ఈ రోజు జరిగే మంత్రివర్గ భేటీ లో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. మెట్రో, రైతు భరోసాతో పాటుగా బీసీ రిజర్వేషన్లు.. స్థానిక ఎన్నికల పై కీలక నిర్ణయానికి సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. తెలంగాణ మంత్రివర్గం ఈ రోజు సమావేశం కానుంది. ఈ భేటీలో కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేయనున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల - మిగతా 2 లో

## బీహార్ ఎన్నికల వేళ ఒవైసీ సంచలనం



- కొత్త కూటమి ఏర్పాటు
- ఆజాద్ సమాజ్, రాష్ట్రీయ శోషిత్ సమాజ్ పార్టీలతో పొత్తు
- 35 స్థానాల్లో ఎంఐఎం, 25 చోట్ల ఆజాద్ సమాజ్ పార్టీ పోటీ
- మత శక్తులను అడ్డుకోవడమే లక్ష్యమన్న ఎంఐఎం

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో, అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం పార్టీ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో రెండు ఇతర పార్టీలతో కలిసి కొత్త రాజకీయ కూటమిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో బీహార్ రాజకీయాల్లో మరో కొత్త ఫ్రంట్ ఆవిర్భవించినట్లయింది. కిషన్‌గంజ్‌లో ఏర్పాటు చేసిన మీడియా - మిగతా 2 లో

## శ్రీశైల మల్లన్నకు రుద్రాభిషేకం చేసిన మోదీ




- శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించిన ప్రధాని మోదీ
- మల్లికార్జున స్వామికి రుద్రాభిషేకం,
- అమ్మవారికి కుంకుమార్చన
- మోదీ వెంట సీఎం చంద్రబాబు,
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. తన కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ప్రధాని మోదీకి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. - మిగతా 2 లో

## ఆశన్నతో పాటు 170 మంది మావోయిస్టులు సరెండర్

- ఆయుధాలతో పోరాడేవారికి అమిత్ షా వార్నింగ్!
- ఆయుధాలతో పోరాడేవారికి భద్రతాదళాలే తగిన సమాధానం చెబుతాయన్న షా
- చర్చల ప్రతిపాదనను కేంద్రం తిరస్కరించటంతో మావోయిస్టు అగ్రనేతలు ఒక్కొక్కరు లొంగిపోతున్నారు
- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ భూపతి
- శుక్రవారం ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సమక్షంలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న అలియాస్ రూపేష్ జనజీవన స్రవంతిలో కలిశారు



చర్చల ప్రతిపాదనను కేంద్రం తిరస్కరించటంతో మావోయిస్టు అగ్రనేతలు ఒక్కొక్కరు లొంగిపోతున్నారు. బుధవారం మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ భూపతి 60మంది కేడర్‌తో కలిసి లొంగిపోగా, ఇప్పుడు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న అలియాస్ రూపేష్ జనజీవన స్రవంతిలో కలిశారు. ముగ్గురు డివిజన్ కార్యదర్శులు, ఐదుగురు దండకారణ్యం జోనల్ కమిటీ సభ్యులు, 20మంది DVC సభ్యులు సహా 169 - మిగతా 2 లో

## కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట

- మరణశిక్ష ఆదేశంలో మార్పు
- యెమెన్‌లో నర్సు నిమిష ప్రియా మరణశిక్ష ఆదేశంలో తాత్కాలిక మార్పు
- ఆమెను కాపాడే చర్యలు ముమ్మరం చేసిన భారత్
- యెమెన్‌తో చర్చలు జరిపేందుకు కొత్త మధ్యవర్తి నియామకం
- సుప్రీంకోర్టు విచారణలో ఈ వివరాలను వెల్లడించిన కేంద్రం
- యెమెన్ పౌరుడి హత్య కేసులో పదేళ్లుగా జైలు శిక్ష అనుభవిస్తున్న నిమిష



యెమెన్‌లో హత్య కేసులో మరణశిక్ష పడి, పదేళ్లుగా జైలు జీవితం గడుపుతున్న కేరళ నర్సు - మిగతా 2 లో

## ప్రభుత్వ కొనసాగింపుతో ఏపీ నెంబర్ వన్ గ్యారంటీ

- ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం
- ఏపీపై ప్రధానికి అపారమైన ప్రేమ.. అడిగినవన్నీ ఇస్తున్నారన్న లోకేశ్
- నన్నూరులో "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్" బహిరంగ సభ
- ప్రధాని మోదీపై నారా లోకేశ్ ప్రశంసలు




స్థిరమైన ప్రభుత్వం కొనసాగితేనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని, ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టడం వల్లే భారతదేశం ప్రపంచంలో పదో స్థానం నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్‌పోస్ట్ సమీపంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్" బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి - మిగతా 2 లో




## స్వర్ణాంధ్రతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం

- గూగుల్ రాకతో ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తోంది.
- ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి
- నారా లోకేష్ సారధ్యంలో పండుగలా జీఎస్టీ సంస్కరణల ప్రచారం
- కర్నూలులో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ
- ఏపీలో రూ.13,429 కోట్ల ప్రాజెక్టులకు వర్చువల్ శ్రీకారం చుట్టిన ప్రధాని
- కర్నూలు జిల్లా నన్నూరులో ప్రధాని మోదీ భారీ బహిరంగ సభ
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని కొనియాడిన ప్రధాని
- వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ఏపీ కీలక భాగస్వామి అని ప్రశంస
- రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హామీ



వికసిత్ ఏపీతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే జీఎస్టీ సంస్కరణలకు సార్థకత చేకూరుతుందని స్పష్టం చేశారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటివి సాకారం కావడంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఏపీ యువత ఎంతో చైతన్య కలిగిన వారని... సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వంటి వారి నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో వెళ్తోందని... కేంద్రం కూడా పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహకరిస్తుందని ప్రధాని చెప్పారు. - మిగతా 2 లో

## కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష




- మోదీ ఒక కర్మయోగి..
- ఆయన రెండు తరాలను నడుపుతున్నారు
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి
- పవన్ కల్యాణ్
- ప్రధాని మోదీపై పవన్ కల్యాణ్
- ప్రశంసల వర్షం
- ఫలితం ఆశించని కర్మయోగి
- మోదీ అని కితాబు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 17-10 - 2025

# హుజురాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

### బీసీలకు 42శాతం రిజర్వేషన్ అంశంపై హుజురాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి వినతి.





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 16 :** బీసీలకు 42శాతం రిజర్వేషన్ అంశంపై హుజురాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలియజేసిన బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చిలుక మారి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి వినుత్న నిరసన తెలియజేశారు. అలాగే వారు మాట్లాడుతూ.. రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే భిక్ష కాదు.? ఇది మా హక్కు తెలంగాణ రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్ రక్షించుకోటమే కోసం ఈ నెల18న పల్లె పల్లె కదులుతూ, గ్రామాలు కదులుతూ, బిసి జేఏసీ ఇచ్చిన బందును విజయవంతం చేస్తూ కుల సంఘాలు పూర్తి మద్దతు ఇచ్చి బీసీ రిజర్వేషన్ ఆపడం ఎవరి తరం కాదు? అని నిరూపించాలి అన్నారు. బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. బీసీలపై ఎన్నికల సమయంలో మాత్రమే కపట ప్రేమలు చూపించి బీసీల ఓట్లు దండుకుంటాయని తప్ప బీసీలకు రాజ్యాంగపరంగా దక్కాల్సినటువంటి రిజర్వేషన్లు వచ్చికానే స్థానిక సంస్థల ఎలక్షన్లు నిర్వహించాలని అన్నారు. బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి సందెల వెంకన్న, ఉప్పు శీనన్న, మార్త రవీందర్, బీసీ ఆజాద్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, చిట్టంపల్లి నాగరాజు, కందుకూరి భాస్కర్, జూపాక శివమణి, గోస్కుల మధుకర్, చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ గుడాల పద్మజ రాధాకృష్ణ జన్మదిన వేడుకలు

### 5వ సంవత్సరం 108 వ రోజుకు చేరుకున్న అల్పాహారం పంపిణీ



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ గురువారం 5 వ సంవత్సరం 108 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా,లయన్ పరమేశ్వర చారి,లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి రోజు ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు లయన్ గుడాల రాధాకృష్ణ సతీమణి లయన్ గుడాల పద్మజ జన్మదినం సందర్భంగా అల్పాహారంతో పాటు అరటిపండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగిందని వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్ గుడాల పద్మజ రాధాకృష్ణ, లయన్ నంగునూరి సత్యనారాయణ,లయన్ నేతి శ్రీనివాస్,లయన్ గోలి సంతోష్,లయన్ దొంతుల సత్యనారాయణ,లయన్ డాక్టర్ కుమారస్వామి,లయన్ తాటి రాములు, లయన్ దూబకుంట లక్ష్మణ్, లయన్ సామ శ్రీధర్,లయన్ దూబకుంట లచ్చలు,రాము తదితరులు పాల్గొన్నారు.

# మాకు ఉద్యోగంలో చేర్పించండి

### దినసరి కూలీలు





**తెలంగాణ సేన అక్టోబర్ 16 ( బాసర (ప్రతినిధి) :** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం లడ్డు తయారీ కేంద్రంలో లడ్డు ప్యాకేజ్ గా విధులు నిర్వహించిన సుమారు పదిమంది రోజువారి దినసరి కూలీలకు ఉద్యోగ భద్రత లేక వీధిన పడ్డారు. గత 20 సంవత్సరాల నుండి ఆలయంలో విధులు నిర్వహిస్తున్నాం . ఈ సంవత్సరం జనవరి 28వ తేదీన దేవస్థానం అధికారులు వీరిని విధులలో నుండి తీసివేయడంతో సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. తిరిగి వీధులలో వీరిని చేర్చుకోకపోవడంతో లడ్డు దినసరికూలీలు పలుమార్లు ఆలయానికి వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు,కలెక్టర్ తో పాటు హైదరాబాదులోని దేవదాయ శాఖ కమిషనర్ కు కలసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చామన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని తమను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా దేవస్థానం కార్యనిర్వణాధికారిని అంజనాదేవి మాపై దయ తలచి మాకు తిరిగి విధుల్లోకి తీసుకోవాలని లడ్డు దినసరి కూలీలు కోరుతున్నారు.

# దర్గా బాబా కమిటీ ఆధ్వర్యంలో టియుడబ్ల్యుజె ఐజెయు కార్యవర్గానికి ఘన సన్మానం





**తెలంగాణ సేన అక్టోబర్ 16 ( బాసర ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా :-బాసర మండల టియుడబ్ల్యుజె ఐజెయు నూతన కమిటీ విలేకరులను సైలాని దర్గా బాబా కమిటీ ఆధ్వర్యంలో బాబా హైమద్ హుస్సేన్, సయ్యద్ ఖలీల్ సీనియర్ రాజకీయ నాయకుడు దర్గా వద్ద విలేకరులను శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లను పంచిపెట్టారు.విలేకరుల పాత్ర సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని,సమాజాన్ని అభివృద్ధి వైపు అడుగులేసేలా వారి వార్తలు ఉంటాయని అన్నారు.అక్షరం ఆయుదం లాంటిదని అందకారంలో ఉన్న అజ్ఞానులను సైతం వెలుగు వైపు నడిపేలా చేస్తుందని, చిమ్మ చీకట్లు కమ్మిన ఈ సమాజన్ని తట్టి మరీ కాంతిని ప్రసరింప చేస్తుందని అన్నారు.పాత్రికేయులందరికీ ఆయన ధన్యవాదాలు తెలుపుతూ వీరు చేసే పనిలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా అందరికీ సమన్యాయం జరగటంతో పాటు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు.వీరి వెంట అధ్యక్షుడు.నర్సారి భీమ్ రావు,ఉపాధ్యక్షుడు అంతగిరి మాధవ్, జాదవ్ సంజీవ్ పటేల్ పాల్గొన్నారు.

# 18న జరిగే 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్ కు టీజేఏస్ సంపూర్ణ మద్దతు...

### తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ముక్కెర రాజు



**హైదరాబాద్: తెలంగాణ సేన** హుజురాబాద్ అక్టోబర్ 16బీ బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'- (బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు టీజేఏస్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొంటామని గురువారం తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%౨% బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఇటీవల హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని, దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదని శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 9 షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలని, రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. 18 న జరిగే బంద్ కు ప్రజాస్వామికవాదు లందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా మద్దతు పలుకాలని ముక్కెర రాజు విజ్ఞప్తి చేశారు.

# బొల్లిబత్తుల దేవదాసు ప్యానెల్ ఇంటింటి ప్రచారం

### పద్మశాలి లకు సేవ చేయడమే లక్ష్యం
### - బొల్లిబత్తుల దేవదాసు



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సహకార సంఘం ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బొల్లిబత్తుల దేవదాసు ప్యానల్ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి కులస్తుల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులుగా పోటీ చేస్తున్న బొల్లి బత్తుల దేవదాసు, పద్మశాలి సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు గాడిపల్లి అనూప్,సీనియర్ నాయకుడు తలకొక్కుల మధు సూధన్ మాట్లాడుతూ మార్పు కోసం,అనే ట్యాగ్ లైన్ తో పద్మశాలి సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా దేవదాసు, ఉపాధ్యక్షులుగా కోట కిషోర్, ప్రధాన కార్యదర్శిగా గాడిపల్లి ఎల్లంరాజు, కోశాధికారిగా హనుమాన్ దాస్, సహాయ కార్యదర్శిగా సబ్బని నరేష్ పోటీ చేస్తున్నారని కుర్చీ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని పద్మశాలి సమాజానికి పిలుపునిచ్చారు, పద్మశాలి సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ధ్యేయంతో పద్మశాలి యువత అంతా కలిసి దేవదాస్ ప్యానల్ కు సపోర్ట్ చేస్తూ ముందుకు వెళుతుందని పద్మశాలి సమాజంలో మంచి ఆదరణ ఉందని, భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ, ఆదివారం జరగబోయే పద్మశాలి ఎన్నికల్లో అందరూ పాల్గొని కుర్చీ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు, పద్మశాలి ఫంక్షన్ హాల్ పూర్తి చేసి, నిరుపేద పద్మశాలి సమాజానికి అండగా ఉంటామని ఏ సమస్య వచ్చినా మమ్మల్ని సంప్రదించవచ్చు అని, పద్మశాలి సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ యూత్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,నాయకులు హనుమండ్ల నాగరాజు నేత, టి రాజేశం, కుడిక్యాల రమేష్,ఎడెల్లి విష్ణువర్ధన్, భాస్కర్, ప్రసాద్, సత్యం, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్ మనందరి బాధ్యత




**తెలంగాణసేన :** పాలమూరు జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మహబూబ్ నగర్ జిల్లాలో గురువారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అధికారిక పర్యటన తెలంగాణ సేన న్యూస్ మహబూబ్నగర్ : జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని సన్మానించి సాదర స్వాగతం పలికిన ఎంపీ డికె అరుణ అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర ఆధ్వర్యంలో జిల్లా అన్ని శాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షాసమేశం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్న మహబూబ్ నగర్ ఎంపీ %ణ౧%.అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ జిల్లా భౌగోళిక స్వరూపం, జిల్లా అభివృద్ధి, పర్యాటక ప్రాంతాలు, ప్రముఖ దేవాలయాలు, పాడి పంటల వివరాలపై సుధీర్ఘంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కలెక్టర్ విజయేందిర బోయి ప్రధానంగా జిల్లాలో విద్యా వ్యవస్థ, వ్యవసాయం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుతో పాటు జిల్లా అభివృద్ధి కోసం చేస్తున్న వినూత్న కార్యక్రమాలను పవరపాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన కలెక్టర్ విజయేందిరబోయి.

**నిష్ణాతులతో మాట ముచ్చట**

- పాలమూరు జిల్లాకు చెందిన పలు రంగాల్లో నిష్ణాతులైన ప్రతిభావంతులతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సంభాషణ
- ప్రతిభ పాటవాలు వివరిస్తూ గవర్నర్ కి తమను తాము పరిచయం చేసుకున్న ప్రతిభావంతులు, అవార్డు గ్రహీతలు జిల్లాలో అన్ని రకాల సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని, ముఖ్యంగా టీబీ ముక్త్ భారత్ సాధన కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని డిమాండ్ చేశారు. టీబీ నివారణకు అవసరమైన చర్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. టీబీ అనే మహమ్మారిని పారద్రోలేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి , తగిన జాగ్రత్తలు తీసుకుంటే.. టీబీ అంత పెద్ద రోగం ఏమి కాదు .సామాజక అవగాహనతోనే ఈ రుగ్మత నివారణ సాధ్యం టీబీ నివారణపై ప్రజలకు అవేరేనెస్ కల్పించాలి, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి. కళాకారులు, రచయితలను సద్వినియోగం చేసుకోవాలి.పాలమూరు జిల్లాలో అన్ని రంగాల్లో నిష్ణాతులు ఉన్నారు. జిల్లాలో చాలా మంది నిష్ణాతులు, ప్రతిభావంతులు ఉన్నారు . వీళ్ళందరిని జిల్లా అభివృద్ధిలో భాగస్వాములను చేయాలి. జిల్లా అభివృద్ధిలో మీ అందరికి పాత్ర ఉండాల్సిన అవసరం ఉన్నది . ఎవరు ఏ రకంగా ఉపయోగపడతారో వారందరిని వినియోగించుకోవాలి. టీబీ ముక్త్ భారత్ పై నాటకాలు, పాటలు, ప్రచారాలు, డాన్స్ లతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అప్పుడే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ (ముక్త్ భారత్) కార్యక్రమానికి సార్ధకత ఉంటుంది.క్షేత్రస్థాయికి తీసుకెళ్ళాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయి . వాటిని క్షేత్రస్థాయికి చేర్చాల్సిన బాధ్యత అధికారులదే . ముఖ్యంగా సూర్యఘర్ యోజన, పియంశ్రీ వంటి పథకాలు పేద మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడేవి.ఈ పథకాల వల్ల ఎలా లబ్ది పొందాలో ప్రజలకు వివరించాలి.అర్హులు అందరికి ఈ పథకాల ఫలాలు అందాలి. సూర్య ఘర్ యోజనతో పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక పొదుపు సాధ్యం అవుతుంది.

**అభివృద్ధి విజన్ భేష్**

జిల్లాలో అభివృద్ధి విజన్ బాగుంది. జిల్లా అధికారులు ప్రజలతో అనుసంధానం అవుతున్న తీరు చాలా బాగుంది , పాలమూరు జిల్లాలో మీ అందరిని కలుసుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు.

# ప్రజాపాలనలో జిల్లా అధ్యక్ష పదవిపై కార్యకర్తల అభిప్రాయ సేకరణ...

### -పాల్గొన్న హుజూరాబాద్ నియోజకవర్గ, సైదాపూర్, చిగురుమామిడి కాంగ్రెస్ నాయకులు.
### - నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ.
### - ఉత్సాహంగా జరిగిన కార్యక్రమం.










**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 16 :** సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకొచ్చిందని కర్ణాటక రాష్ట్ర హంగల్ శాసన సభ్యుడు మానే శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, టీపీసీసి పరిశీలకులు మ్యాడం బాలకృష్ణ మీడియా సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గతాని కంటే బిన్నంగా ఈ సారి జిల్లా అధ్యక్షుల ఎంపికను వార్డు, గ్రామం,మండల,నియోజక వర్గ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకొని జిల్లా అధ్యక్షున్నీ ఎన్నుకోవడం జరుగుతుందని,దేశంలోనీ ఐదు రాష్ట్రాల్లో పూర్తి చేసుకొని దక్షిణ భారతదేశంలోనీ తెలంగాణకు ఈకార్యక్రమాన్ని తీసుకువచ్చామని, జిల్లాల వారిగా పరిశీలకులు నాయకుల అభిప్రాయాలు తీసుకుంటున్నమని,ప్రజల మధ్య ఉండి ప్రజలతో మమేకమయ్యే నాయకులకు అవకాశం దక్కుతుందని, రాబోయే రోజుల్లో జిల్లా అధ్యక్షులకే కాదు మండల నాయకులను కూడా ఇదే విధంగా ఎన్నుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వరకట్నం వేధింపులకు వివాహితీ బలి





**తెలంగాణ సేన అక్టోబర్ 16 ( బాసర ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా బాసర వరకట్న వేధింపులకు ఓ వివాహిత బలైంది. నిర్మల్ జిల్లా బాసర మండలం దొడపూర్ గ్రామానికి చెందిన మాధవి(23) భర్త, కర్మనే మనోజ్ అదనంగా కట్నం తీసుకురావాలని వేధించారు. దీంతో అత్తింటి పోరు పడలేక ఆమె బుధువారం రాత్రి సమయంలో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దొడపూర్ గ్రామానికి చెందిన కర్మనే మనోజ్ గత నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు . మద్యానికి బానిసై రోజు తాగి వచ్చి గొడవ పడి మాధవిని కొట్టేవారు. వేధింపులు భరించలేక అదనంగా కట్నం తీసుకురావాలని మాదవి కి మానసికంగా, శారీరకంగా వేధించారు. బాధని భరించలేక తన ఇంట్లో చున్నితో ఉరి వేసుకొని మరణించిందని. మృతి ర్యాలీ తండ్రి బాసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా బాసర ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**ముధోల్ :16 అక్టోబర్ (తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్ :మండల కేంద్రమైన ముధోల్ లోని ఆయా వార్డుల్లో గ్రామపం చాయతీ ఈవో అన్వర్ అలీ ఆ ధ్వర్యంలో పారిశుద్ధ్య పనుల ను గురువారం ముమ్మరం గా చేపట్టారు. మురికి కాలువ లను శుభ్రం చేసి చెత్త చెదా రాన్ని తొలగించి మట్టిని డంపిం గ్ యార్డ్‌కు తరలి స్తున్నారు. ఇంటింటా వచ్చే ట్రాక్టర్ లో తడి పొడి చెత్తను వేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపం చాయతీ సిబ్బందికి సహకరిం చాలని కోరారు. చెత్తను మురు గు కాలువల్లో వేయకుండా చె త్త బండి లోనే వేయాలని సూ చించా రు. ప్రజల సహకారం తో పారి శుద్ధ్య పనులను యు ద్ధ ప్రాతి పదికన పూర్తి చేయ డానికి త మ వంతు గా కృషి చేస్తామ న్నారు. ఇప్ప టికే వార్డుల వారీ గా మురుగు కాలువలను శు భ్రం చేసే పనులు చేపట్టడం జరిగిందని వెల్ల డించారు. ప్రజలకు ఇ బ్బందులు కలగకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశు ద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 17-10 - 2025

# నేడు ముధోల్ కు ఎమ్మెల్యే రాక



## మండల అధ్యక్షులు కోరిపోతన్న.

**ముధోల్:16అక్టోబర్(తెలంగాణ సేన న్యూస్) :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ కు ఎమ్మెల్యే రామారావు పటేల్ శుక్రవారం రానున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు కోరిపోతన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన ముధోల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన షాద్ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేసేందుకు క్యాంప్ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు అందజేస్తారని పేర్కొన్నారు. దీంతో బిజెపి పదాధికారులు, కార్యకర్తలు నాయకులు సకాలంలో విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గోపాలమిత్ర సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా సింగం రాజు యాదవ్



**తెలంగాణ సేన,** సిద్దిపేట జిల్లా గోపాలమిత్ర సంఘం ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికలు ఓటింగ్ పద్ధతిలో నిర్వహించారు, గోపాలమిత్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సింగం రాజు యాదవ్, కార్యదర్శిగా వై యాదగిరి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా సింగం రాజు యాదవ్ మాట్లాడుతూ గోపాలమిత్ర సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా మరొకసారి నాకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, రైతులకు అండగా ఉంటూ, పాడి పశువుల రైతులకు నిత్యం సేవ చేస్తూ, అందరికీ మేలు చేసే విధంగా కృషి చేస్తామని, అన్నారు ఈ సందర్భంగా గోపాలమిత్ర సంఘం సభ్యులు రైతులు నూతన కార్యవర్గానికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్,ఆంజనేయులు,భాస్కర్,శ్రీరాములు, రవి తదితరులు పాల్గొన్నారు

# వైద్య శిబిరానికి మెరుగైన స్పందన



**ముధోల్:అక్టోబర్ 16:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్:నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని శ్రీ పశుపతినాథ్ ఆలయ ఆవరణలో గురువారం నిర్వహించిన ఆరాధన ఆయుర్వేద వైద్య శిబిరానికి మెరుగైన స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆరాధన ఆయుర్వేద వెల్నెస్ రీసెర్ సెంటర్ (భైంసా) ఆధ్వర్యంలో వైద్యురాలు జూలీ (కేరళ) దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద మందులు, యోగ,నేచురోపతి పద్ధతుల్లో ఉపశమనం పొందవచ్చు అన్నారు వైద్య శిబిరంలో వచ్చిన రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించి సలహాలు సూచనలు అందజేశారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 100 రోగులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వేదాంత్ పాటిల్, బిడిసి అధ్యక్షుడు వరగంటి విఠల్, మున్నూరు కాపు సంఘం తాలూకా అధ్యక్షుడు రోళ్ళ రమేష్, బీడీసీ ఉపాధ్యక్షుడు పల్లె నాగేష్, కోశాధికారి జిందంవార్ వెంకటేష్, ఆసుపత్రి పర్యవేక్షకులు పి. శ్రీనివాస్, సిబ్బంది గణేష్, పాపేష్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు

## – యువతలో జాగృతి



**భైంసా: అక్టోబర్ 16:తెలంగాణ సేన న్యూస్ :** ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరస్వతి డిగ్రీ మరియు డైట్ కాలేజీ, భైంసా లో "డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు" ఘనంగా నిర్వహించబడింది. యువతలో మత్తు పదార్థాల వాడకాన్ని నివారించడం, అలాగే సైబర్ నేరాల నుండి జాగ్రత్తగా ఉండే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. ఈ సదస్సులో పట్టణ ఎస్.ఐ. నవనీత్ రెడ్డి, ఎఎస్ఐ దేవరావు, ఇంపాక్ట్ ట్రైనర్ మరియు ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్, ప్రముఖ గాయకుడు లక్ష్మణ్ తోట గారు పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు. వాడేకర్ లక్ష్మణ్ మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రేరణాత్మక ప్రసంగం చేసి, యువత తమ లక్ష్యాలను సాధించడానికి సానుకూల ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. లక్ష్మణ్ తోట గారు సంగీతం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించే పాటలు పాడి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ సంజీవ్, లెక్చరర్స్ శ్రీనివాస్ మరియు ఇతర బోధనా సిబ్బంది, డిగ్రీ మరియు డైట్ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో సద్వ్యవహారం, చైతన్యం పెంపొందించాలనే ఆశాభావం నిర్వాహకులు వ్యక్తం చేశారు.

# కేసీఆర్‌కే ఓటు - గోపన్న గెలుపే జూబ్లీహిల్స్ ప్రజల ఆశయం..!



**తెలంగాణ సేన న్యూస్ /జూబ్లీహిల్స్** నియోజకవర్గంలోని రైమాత్‌నగర్ డివిజన్ : గుండెల్లో బస్తీ ప్రాంతాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారానికి స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు విశేషంగా హాజరై, మన సునీతమ్మ గెలవాలి అంటూ నినాదాలతో ఊరంతా మార్మోగించారు.ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్న సునీతమ్మ, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఆమెను చూసిన ప్రజలు ప్రేమతో దీవెనలు ఇస్తూ, "కేసీఆర్‌కే ఓటేస్తాం%ా% గోపన్నకే ఓటేస్తాం!" అంటూ ఆనందం వ్యక్తం చేశారు.మాగంటి గోపీనాథ్ పట్ల ప్రజల్లో ఉన్న అభిమానాన్ని గుర్తుచేస్తూ పలువురు,గోపన్ అంటే మాకు ఎంతో ఆప్యాయత, సునీతమ్మ వస్తుంటే గోపన్నే వస్తున్నట్టే అనిపిస్తోంది" అని పేర్కొన్నారు.ఈ బస్తీ పర్యటనతో రైమాత్‌నగర్ ప్రాంతంలో బీఆర్ఎస్ తరపున ఎన్నికల వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది.

# వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం...



**వేములవాడ, అక్టోబర్ 16 (తెలంగాణ సేన) :** వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ దైవ సంబంధులు శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారు తేదీ 19- 10- 2025 ఆదివారం రోజున వేములవాడకు ధర్మ విజయ యాత్ర లో భాగంగా వేములవాడ కు విచ్చేస్తున్నందున వారికి హిందూ బంధువులందరూ పాల్గొని స్వాగతం పలకాలని కోరారు ప్రతాప రామకృష్ణ గారు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకులు భారత దేశంలో నాలుగు పీఠాలను స్థాపించి వాటిని సంరక్షిస్తున్న దైవ సమానులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారు ధర్మ విజయ యాత్ర లో భాగంగా శంకరా మఠం అభినవ విద్యా తీర్థ సదనం బ్రాహ్మణ నిత్యాన్న సత్రం కుంభాభిషేకానికి విచ్చేస్తున్న సందర్భంగా వేములవాడలోని మహిళలు ప్రతి ఒక్క హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని వారి అనుగ్రహ భాషణం పొందాలని కోరారు వారి దర్శనం మన జన్మజన్మల పుణ్యంగా భావించి అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్,కోలా కృష్ణస్వామి బండ మల్లేశం,రుద్రంగి వెంకటేశం,సంటి మహేష్, బిల్లా కృష్ణ, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, సాయి, కటకం శ్రీనివాస్,అన్నం నరసయ్య, నామాల శేఖర్ చిక్కుడు మల్లేశం, పిన్నింటి హనుమాన్లు,జవ్వాజి శేఖర్ గుంటి కనకయ్య, మైలారం శ్రీనివాస్ రాజు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 18న తెలంగాణ బంద్ విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ

## వరంగల్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ బందుకు విద్య, వ్యాపార సంస్థలు సహకరించాలి

## వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్





**తెలంగాణసేన : వ**రంగల్ జిల్లా వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న జరిగే తెలంగాణ బంద్ లో రాజకీయ పార్టీలకతీతంగా సమస్త బీసీ శ్రేణులు పాల్గొని బీసీల ఐక్యతను చాటాలని బిసి సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ నాయకులు కొల్లూరి లక్ష్మినారాయణ లు బీసీ సంఘం మరియు బీసీ కుల సంఘాలతో కలిసి నర్సంపేట పట్టణంలోని అమరవీరుల జంక్షన్ లో తెలంగాణ బంద్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 18న జరిగే రిజర్వేషన్ల బంద్ కు వరంగల్ జిల్లాలోని నియోజకవర్గాలతో పాటు అన్ని మండలాల్లోని విద్య సంస్థలు వ్యాపార వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ తెలంగాణ బందు ద్వారా బీసీల ఐక్యతను చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు బీసీలకు జరుగుతున్న అన్యాయాలు అన్యాయాన్ని దేశానికి వినిపించడమే ఈ బందు చేయాల్సి వస్తుందని బిసి లకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన రిజర్వేషన్లను అగ్రకులాలు కోర్టులను వేదికగా చేసుకొని అడుగడుగునా అడ్డుకుంటున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. బీసీ నాయకులు కొల్లూరి లక్ష్మినారాయణ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో జరిగే బీసీ ఉద్యమంలో బీసీల ఆత్మగౌరవాన్ని అభిమానాన్ని దెబ్బతీస్తూ బీసీల రిజర్వేషన్లను బీసీల రిజర్వేషన్లను తగ్గించారని కుట్రలు చేస్తున్న వాళ్లకు బీస్ బుద్ధి చెప్పేలా బీసీల ఉద్యమించే సమయం ఆసన్నమైనదని హెచ్చరించారు. ఈ బందుకు అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. అనంతరం ఈనెల 18న బీసీల రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర జేఏసీ ప్రకటించిన తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకులు అదేవిధంగా బీసీ కుల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరి రవి ముదిరాజ్. జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ జిల్లా యూత్ అధ్యక్షుడు కదారి సురేష్ యాదవ్, బీసీ నాయకులు, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, బీసీ నాయకులు, రజక సంఘం అధ్యక్షులు కొల్లూరి లక్ష్మీనారాయణ, బీసీ సీనియర్ నాయకులు రామగోని సుధాకర్ గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, బీసీ సంఘం నాయకులు బుర్ర సుదర్శన్ గౌడ్, మేడి చిన్న సంతోష్ గౌడ్, చెన్నారావుపేట మహిళా మండల అధ్యక్షురాలు బండి విజయ, విశ్వబ్రాహ్మణ సంఘం డివిజన్ అధ్యక్షులు గాండ్లోజు సురేందర్ చారి, గంగపుత్ర సంఘం అధ్యక్షులు గంగపుత్ర గుంటి సంజీవ, మైస కుమారస్వామి, పెరిక సంఘం నాయకులు కక్కుర్ల రమేష్, వడ్డెర సంఘం నాయకులు ఓర్సు సాంబయ్య, ఓర్సు రాజేందర్, రజక సంఘం నాయకులు మామిడాల నరసయ్య రాయరాకుల శ్రీనివాస్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొలన కొండ రవి, కుండె భద్రయ్య కురుమ, గోపగాని వేణు గౌడ్ లతో పాటు వివిధ కుల సంఘాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, అక్టోబర్ 16 (తెలంగాణ సేన) :** ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ పట్టణంలోని బస్ డిపో వద్ద గల 144 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు.రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందనీ తెలిపారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు.బస్ డిపో వద్ద 144ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే గతంలో మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. వాటి నిర్మాణం కోసం టెండర్ పక్రియ పూర్తి చేసి త్వరలోనే నిర్మాణాలను డిసెంబర్ 15 లోపు పూర్తి చేయాలని అధికారులకు విప్ సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గొట్టే అన్వేష్, గృహ నిర్మాణ శాఖ పిడి శంకర్,ఆర్ అండ్ బి డి ఈ శాంతయ్య, వరప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 18న బందుకు గంగపుత్ర సంఘం మద్దతు




**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్:** గంగపుత్ర సోదర సోదరీమణులకు తెలంగాణలోని వెనుకబడిన తరగతుల కుల బంధువులందరికీ అగ్రవర్ణాల్లో ఉన్నటువంటి బీసీ బిల్లుకు మద్దతు తెలిపినటువంటి మా శ్రేయోభిలాషులకు బీసీ బిల్లుకు మద్దతు తెలుపుతున్నటువంటి అన్ని రాజకీయ పార్టీల నాయకులకు కార్యకర్తలకు నమస్కారం, నేను డాక్టర్ దేశ బోయిన రఘు తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం, అధ్యక్షున్ని మీ ముందుకు రావడానికి గల కారణం గత అసెంబ్లీ ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ జాతీయ నాయకుడు పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడు గౌరవనీయులు రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినట్టయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించడం జరిగింది అనుకున్నట్టుగానే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టింది, ఇచ్చిన మాట ప్రకారం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది, ప్రతిపక్షాలు అయినటువంటి భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ, మజిలీస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీ మొదలగువారు ఈ బిల్లుకు అసెంబ్లీలో పూర్తి మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేయడమైనది అసెంబ్లీలో తీర్మాంచిన బిల్లును గవర్నర్ గారికి మరియు రాష్ట్రపతి గారికి పంపించడం జరిగింది. ఇది ఇలా ఉండగా బీసీ బిల్లును అనుసరించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ జారీ చేయడమైనది. 42 శాతం బీసీ బిల్లును వ్యతిరేకిస్తూ ఇద్దరు రెడ్డి వర్గానికి చెందినవారు హైకోర్టును ఆశ్రయించడం జరిగింది తెలంగాణ హైకోర్టు వారి పిటిషన్ పరిశీలించి 42 శాతం బీసీ రిజర్వేషన్కు వ్యతిరేకంగా వారికి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. మునపటి సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఉటంకిస్తూ చూపుతూ తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం అయినది ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కి వర్తించని సుప్రీంకోర్టు ఆదేశాలు మరి బీసీల రిజర్వేషన్ కు ఎలా వర్తిస్తాయో మరి తెలంగాణ న్యాయమూర్తులు జవాబు చెప్పాలి. ఈ ఆదేశాలు ఉత్తర్వులు తదనంతరం బీసీ సంఘాలన్నీ ఏకమై జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ఆ కమిటీకి చైర్మన్ గౌరవ ఆర్ కృష్ణయ్య గారు, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గారు, వైస్ చైర్మన్ గా గౌరవ నారగోని గారు వ్యవహరిస్తున్నారు బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా 18 నాడు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు బంద్ ఫర్ జస్టిస్ గా నామకరణం చేసిన ఈ బందును సక్సెస్ చేయవలసిందిగా వారు కుల సంఘాలను కోరడం జరిగింది వారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం ఈ బందుకు పూర్తి మద్దతును ప్రకటించడం జరిగింది. కావున రాష్ట్రంలో నీ తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అనుబంధ కమిటీలు, జిల్లా కమిటీలు స్థానికంగా ఉన్నటువంటి బిసి సంఘాలతో కలిసి ఇతర కుల సంఘాలతో కలిసి జాయింట్ యాక్షన్గా కానీ స్టీరింగ్ కమిటీ గా కానీ ఏర్పడి మీ మీ జిల్లాలలో గ్రామాల్లో మండలాల్లో హైదరాబాద్ సిటీలోని డివిజన్ల వారీగా అసెంబ్లీల వారీగా గాంధేయ మార్గంలో శాంతియుతంగా బంద్ ఫర్ జస్టిస్ ను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. అలాగే రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు, వ్యాపార సంస్థలకు, విద్యార్థుల తల్లిదండ్రులను ముఖ్యంగా ఆర్టిసి యాజమాన్యానికి, ఆటో యూనియన్లకు మరియు పెట్రోల్ బంక్ ల యజమానియానికి ఈ బందులో పాల్గొని బీసీ రిజర్వేషన్ బిల్లుకు పూర్తి మద్దతును ప్రకటించవలసిందిగా కోరుచున్నా ము ఈ బంధుతో ఈ ఉద్యమం ఆగదు ఇది ఆరంభం మాత్రమే 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం గౌరవాధ్యక్షుడు కార్మకొండ యాదగిరి, జాతీయ మత్యకార సంఘం తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు అక్కపల్లి ఉదయ్ కిరణ్ తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం కార్యదర్శులు దామెన సదానంద గారు వంగల సుధాకర్,అంబటి రమేష్ పాల్గొన్నారు.

# భక్తులకు రాజన్న దర్శనం నిరంతరంగా కొనసాగాలి

## ప్రచార రథంపై దేవుడి దర్శనం ఎలా కల్పిస్తారు

## రాజన్న ఆలయం పురాతన ఆలయం... రాతి కట్టడాలతో నిర్మించాలి

## 5 వేలకు పైగా చిరు వ్యాపారస్తులున్నారు వారి జీవనోపాధి ఎట్లా

## అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసి వేయవద్దు

## సమ్మక్క సారక్క , మహాశివరాత్రి జాతర తర్వాతే రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయాలి



**వేములవాడ, అక్టోబర్ 16 (తెలంగాణ సేన) :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం నిరంతరంగా కొనసాగాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. గురువారం ఆయన నివాసంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ రాజన్న ఆలయాన్ని మూసివేస్తున్నారని వస్తున్న ప్రకటనలు భక్తుల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం ఎల్ఈడీ స్క్రీన్‌పై చూపిస్తామని, ప్రచార రథంపై దేవుడిని చూపిస్తామని చెబుతున్నారు..ప్రచార రథం చుట్టూ భక్తులు తిరగాలా? ఇది ఏ విధమైన ఆలోచన?" అని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, జాతరలు ముఖ్యంగా సమ్మక్క -సారక్క, మహాశివరాత్రి వరకు ఆలయాన్ని మూసివేయకుండా దర్శనం నిరంతరంగా కొనసాగించాలన్నారు. రాజన్న ఆలయం చుట్టుపక్కల 5 వేలకుపైగా చిరు వ్యాపారులు తమ జీవనోపాధి సాగిస్తున్నారు. ఆలయం మూసివేతతో వారి జీవితాలు దెబ్బతింటాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.అప్పులు చేసి షాపులు నడుపుతున్న వ్యాపారులు తీవ్ర ఆర్థిక కష్టాల్లో పడతారు అని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ, రాజన్న ఆలయం పురాతన కట్టడం కావడంతో కాంక్రీటు నిర్మాణాలు కాకుండా కృష్ణ శిలలతో రాతి కట్టడాలే నిర్మించాలని సూచించారు. యాదాద్రి ఆలయాన్ని కేసీఆర్ నల్లరాతితో అద్భుతంగా నిర్మించిన విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు .

అలాగే రాజన్న ఆలయాన్నీ ఆ శైలిలోనే అభివృద్ధి చేయాలి అన్నారు.అదే విధంగా ఆలయ విస్తరణలో భూసేకరణ సమయంలో ఒక్కో ఎకరాకు రూ.93 లక్షల పరిహారం చెల్లించి 35 ఎకరాల మేర విస్తరణ జరిపినది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలోనేనని గుర్తు చేశారు.

ఆలయ అభివృద్ధి ఎంత వ్యయంతో జరుగుతుందో, ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. భక్తుల సౌకర్యాలకే ప్రాధాన్యం ఇవ్వాలి, ముందుగా క్యూ కాంప్లెక్స్, అన్నదాన సత్రాలు నిర్మించండి. గర్భగుడిలో పిల్లర్లు తీయడం, పెద్ద మెషిన్లతో తవ్వకాలు చేయడం వల్ల ఆలయానికి పగుళ్లు వస్తే బాధ్యత ఎవరిది?" అని ప్రశ్నించారు. జాతరలను దృష్టిలో ఉంచుకుని మూడు నెలల తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. రాజన్న దర్శనం భక్తులకు నిరంతరంగా కొనసాగిస్తూ వారి మనోభావాలను కాపాడాలని మీడియా ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం, అని చల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయిన్పల్లి వినోద్ కుమార్ తెలిపారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, జోగిని శంకర్, గోలి మహేష్, నాయకులు కొండ కనుకయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రూరల్ మండల అధ్యక్షుడు గోసుకుల రవి, నాయకులు కటకం మల్లేశం, గణేష్, వెంకట్ రెడ్డి, హింగే కుమార్, సందీప్, సాయి, రఫీ, గోపి, మధు, అరుణ్, తంపుల సుమన్, పసుల అంజి, అర్బన్ నాగుల రాము గౌడ్, రెహమాన్, సయ్యద్, నాయకులు రమేష్ రావు, ప్రతాప్ తదితరులున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 17 - 10 - 2025

# బీసీలను మోసం చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ : బి ఆర్ ఎస్ వి






**తెలంగాణసేన :** పార్లమెంట్ లో లకు 42 శాతం (రాజకీయ ఉద్యోగ విద్య) రంగాల్లో బీసీ బిల్లు తక్షణమే ప్రవేశపెట్టాలి 75 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు బీసీలకు రిజర్వేషన్ న్యాయబద్ధంగా కల్పించకుండా మోసం చేస్తా ఉన్నారు అని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వేదికగా నిరసన తెలియజేసిన బి ఆర్ ఎస్ వి ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమని తెలిసినప్పటికి పార్లమెంట్ లో ఆ పని జరిగేలా కేంద్రంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధి తో పని చేయట్లేదు! అనుసరించిన ప్రక్రియ అంతా అస్తవ్యస్తంగా వుంది! చెల్లని జీఓలతో డ్రామా నడిపించారు! నాలుగైదు రకాలుగా మాట్లాడి నానా గందరగోళం సృష్టించారు. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరపున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్తున్నారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో లోఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చేయాల్సిందంతా చేసాం, కోర్టులు కొట్టివేసాయి.. పార్టీ పరంగా ఇస్తామని ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుంది కేంద్రంపై యుద్ధం చేయడానికి కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు బీసీల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుంది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు రవి.నాగరాజు, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేంద్ర, నిఖిల్, శరత్ గౌడ్, ప్రసాద్, భాను, వెంకట్, ప్రణయ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ



**కథలాపూర్, అక్టోబర్ 16 (తెలంగాణ సేన) :** కథలాపూర్ మండలం దుంపేట గ్రామానికి చెందిన కొప్పుల మల్లేశం తండ్రి కొప్పుల రాజారామ్ గారు ఇటీవల మృతిచెందగా, అలాగే గోపిడి మహేందర్ గారి తండ్రి గంగారం గారు ఇటీవల మరణించగా అలాగే తాండ్రియాల్ గ్రామం మంచాల మహేష్ గారి మామ ముక్కెర శంకర్ ఇటివల అనారోగ్యంతో మరణించగా తాండ్రియాల్ గ్రామం మంచాల మహేష్ గారి మామ ముక్కెర శంకర్ ఇటివల అనారోగ్యంతో మరణించగా, గంబీర్పూర్ గ్రామం రజారపు లక్ష్మీరాజం గారి తండ్రి లింగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగావారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మామిడిపల్లి రవి , కిరణ్ రావ్, భూమరెడ్డి, బాలు, జలంధర్, రమేష్ గౌడ్ ప్రతాపరెడ్డి, రఫీ,దేవేందర్ రెడ్డి , నాగ మల్లేష్ , సంజీవ్ ప్రశాంత్ ,భూమ గంగారం, గంగారావు ,రాజేష్ , అనిల్, గంగాధర్, జలంధర్, విజయ,రాజేశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి ,కిరణ్, రామాంజనేయులు ,ముజీబ్ లింబాద్రి తదితరులు ఉన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వేడిలో ఎర్రగడ్డ

## -ఆందోల్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ శ్రేణుల భారీ సమావేశం



**తెలంగాణ సేన న్యూస్ :హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో ఆందోల్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు నేడు ఎర్రగడ్డ డివిజన్‌లో భారీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎర్రగడ్డ ఇన్చార్జిగా అందోల్ మాజీ ఎమ్మెల్యే గౌ. శ్రీ చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎన్నికల వ్యూహరచన, బూత్ వారీ సమన్వయం, ప్రజలతో మమేకం వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది. చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్‌లో బీ.ఆర్.ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ని భారీ మెజార్టీతో గెలిపించడం మనందరి బాధ్యత. కేసీఆర్ ఆలోచనలను ప్రజలకు చేరవేయడంలో ప్రతి కార్యకర్త ముందుండాలి" అని తెలిపారు. "అదనంగా, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలు, 6 గ్యారంటీలు, 420 హామీలు వంటి విషయాలను ప్రజలకు విస్తృతంగా వివరించాల్సిన అవసరం ఉన్నట్లు ఆయన గుర్తుచేశారు.

# నేడు బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు విచారణ..

## ఎస్ఎల్‌పీ విచారణ, తీర్పుపై తీవ్ర ఉత్కంఠ



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు అంశంపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలుచేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)ను సుప్రీంకోర్టు నేడు(గురువారం) విచారించనున్నది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు అంశంపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలుచేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు నేడు(గురువారం) విచారించనున్నది. సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుపైనే స్థానిక ఎన్నికల నిర్వహణ, బీసీల రిజర్వేషన్ల భవితవ్యం ఆధారపడి ఉండటంతో అత్యున్నత ధర్మాసనం ఏ తీర్పు ఇస్తుందోనని రాజకీయవర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో అమలుపై హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే.హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తి వేయాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్‌పీ వేసింది. ఈ పిటిషన్ తాజాగా న్యాయస్థానం రిజిస్ట్రీలో లిస్ట్ కావడంతో గురువారం విచారణకు రానున్నది. ఈ పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్‌మెహతా ధర్మాసనం విచారించనున్నది. అయితే ప్రభుత్వ వాదనలు వినడాని కంటే ముందే తమ వాదనలను కూడా పరిగణనలోకి హైకోర్టులో పిటిషనర్ మాధవరెడ్డి ఇప్పటికే కెవియట్ పటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పు కోసం తెలంగాణ ప్రజలతోపాటు బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు ఆసక్తిగా, ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

# భూ పంచాయతీలో పోలీసుల జోక్యం..!

## కేసు పెట్టడానికి వెళ్లిన బాధిత వృద్ధుడినే "నిందితుడివి" అంటూ ముద్ర.!

## నాపై నా భార్యపై ఎస్సీ,ఎస్టీ కేసు ఎలా పెడతారు..?

## డీజీపీ మాటలకు విరుద్ధంగా చిన్నగూడూరు ఎస్సై దుస్సాహసం..





**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి :-** "పోలీసులు ప్రజలకు రక్షణకవచం కావాలి, భూవివాదాల్లో జోక్యం చేసుకోవద్దు" అంటూ రాష్ట్ర డీజీపీ, మహబూబాబాద్ ఎస్పీ అనేకసార్లు హెచ్చరిస్తూ వచ్చారు.అయితే ఆ ఆదేశాలు మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడూరు మండల పోలీస్ స్టేషన్ గేటు దాటకుండానే ఆగిపోయినట్లు అనిపిస్తోంది.ప్రజల న్యాయం కోసం ఉండాల్సిన పోలీస్ స్టేషన్ ఇప్పుడు భూదందా కేంద్రంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**లంచం ఇచ్చి కేసు.. రైతుపై రౌడీ పాలసీ!**

భూవివాదంలో న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన రైతు నీలం శంకరయ్య (67) ం కేసులు పెట్టించబడిన బాధితుడిగా, అవమానానికి గురైన వృద్ధుడిగా మారిపోయారు. చిన్న గూడూరు మండల కేంద్రంలో 3,4 సర్వే నెంబర్లు మొత్తం 33 గుంటల భూమిలో నేనే పని చేస్తే నా భూమి మీద కొంతమంది బినామీ హక్కుదారులు స్థానిక ఎస్సై వారి నుంచి లంచం తీసుకొని నా మీదే ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించారు. నేను పిటిషన్ ఇచ్చి 'రిటర్న్ పిటిషన్ ఇవ్వండి' అంటే ఎస్సై ప్రవీణ్ కుమార్ 'ఇవ్వను, ఏం చేసుకుంటావో చేసుకో' అంటూ దురుసుగా మాట్లాడారు," అని శంకరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తు ఇచ్చి సుమారు ఆరు నెలలు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోలేదని, పైగా "రిసీవ్డ్" ఇవ్వమంటే కూడా ఇవ్వలేదని ఆయన తెలిపారు."న్యాయం కోసం వెళ్లినా, న్యాయం అడిగిన నన్నే నిందితుడిని చేశారు," అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

**న్యాయం కోరిన వృద్ధుడికి పోలీస్ స్టేషన్‌లో అవమానం!**

"పోలీస్ స్టేషన్‌లో 'నువ్వు నిందితుడివి, కూర్చోవడానికి అర్హుడు కాదు' అంటూ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానానికి మచ్చ తెస్తూ 67 ఏళ్ల వృద్ధుణ్ణి నిలబెట్టి అమర్యాదగా ప్రవర్తించారు.నా వయసు,స్థితి పరిగణనలోకి తీసుకోకుండా ఎస్సై ప్రవీణ్ కుమార్ దురుసుగా ప్రవర్తించారు.అని ఈ వ్యవహారాన్ని చిత్రీకరిద్దామని నా ఫోన్ తీయగా గుంజి కొట్టడానికి కూడా ప్రయత్నించారు," అని బాధితుడు తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు.

నాపై నా భార్యపై ఎస్సీ ఎస్టీ కేసు ఎలా పెడతారు.?

"నా భూమిలో చట్టబద్ధంగా ఇంటిని నిర్మాణం చేస్తుంటే కొందరు బినామీలు పిల్లర్లను కూలగొట్టారు.నేను ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.చివరికి న్యాయం కోసం కోర్టు ద్వారా ప్రైవేట్ కేసు వేయాల్సి వచ్చింది," అని కన్నీరు పెట్టుకున్నారు శంకరయ్య. తన మాటలు వినకపోవడానికి కారణం కూడా స్పష్టమేనన్నారు

"తనకి పడని వారు అంటే కొందరు బినామీ హక్కుదారులే పోలీసుల వద్ద మద్దతు పొందుతున్నారు. నేను వారితో వాదన చేసినా, ఎస్‌ఐ మాత్రం వారివైపు నిలబడ్డాడు," అని ఆరోపించారు. అయితే ఇంతకీ ఆగకుండా, అదే కేసులో తన మీద, తన భార్య మీద కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని ఆయన తెలిపారు.

"ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి కూడా అక్రమార్కులతో చేతులు కలిపాడు. నా భూమిని లాక్కోవడమే అసలు లక్ష్యం," అని ఆయన వేదన వ్యక్తం చేశారు.

భార్య ఆసుపత్రిలో ఉన్నా కేసు..! ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన!

"గొడవ జరిగిన రోజున నా భార్య కంటి సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

అది నిర్ధారించే హాస్పిటల్ డాక్యుమెంట్లు కూడా నా వద్ద ఉన్నాయి. అయినా మాపైనే కేసు పెట్టారు," అని శంకరయ్య వేదనతో మీడియాకు చూపించారు. ఈ ఘటన నెలల క్రితమే చోటుచేసుకున్నప్పటికీ, భయంతో,బాధతో బయటకు చెప్పలేకపోయానని తెలిపారు.

ఇప్పుడే ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, అని ఆయన వివరించారు.

**పోలీసులే రక్షకులా..?**

లేక నిందితుల కవచమా..?

న్యాయం కోసం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన వృద్ధ రైతుని నిందితుడిగా మార్చడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

"న్యాయం కోసం వెళ్లినవాడే నిందితుడవుతాడా..? దాడి చేసినవారు మాత్రం స్వేచ్ఛగా తిరగాలా..?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిందితుడు తప్పు చేశానని పోలీస్ స్టేషన్లో ఒప్పుకున్న నో కేస్..! "తన ఇంటి పిల్లర్లను కూల్చిన నిందితుడు ఠాణా కు వచ్చి అమీన్ సాబ్ ముందే నేనే పిల్లర్లు ను జెసిబి తో కూల్చిన ఏం చేస్తావో చేసుకో అని అన్నా అతనిపై ఎలాంటి కేసు లేదు. పైగా అతని కారు ఎక్కించి ఇంటికి సగనంపాడు ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి. అని బాధితుడు తీవ్ర విమర్శలు చేశారు. నిందితుడు బయట తిరుగుతున్నారు, న్యాయం కోరినవారిపైనే కేసులు!' అని రైతు శంకరయ్య ప్రశ్నిస్తున్నారు."

**'నా పేరు ఎస్పీకి చెప్పావు కదా' ఎస్సై ప్రవీణ్ కుమార్, శంకరయ్య పై బెదిరింపులు!**

**" నిన్ను అన్న మాటలన్నీ ఎస్పీకి చెప్పావు కదా?**

ఎస్పీకి ఇచ్చిన దరఖాస్తులో అన్నీ రాశావు కదా?

నువ్వు ఇచ్చిన దానిమీద నేను కేసు చేయను ం నువ్వేం చేసుకుంటావో చేసుకో!

**నా మీదనే నువ్వు దరఖాస్తు ఇస్తావా?"**

అంటూ ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీస్ స్టేషన్‌లోనే దురుసుగా మాట్లాడారని శంకరయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

ఫిర్యాదుల పై.. స్పందన లేదు!

నీలం శంకరయ్య పలు మార్గాల్లో అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."పోలీసులే నిందితులను కవచంగా నిలిస్తే, రైతు న్యాయం ఎక్కడ పొందాలి..?" అని ప్రశ్నించారు.స్థానిక రైతు సంఘాలు,ప్రజా సంఘాలు ఎస్సై ప్రవీణ్ కుమార్‌పై దర్యాప్తు జరిపించి, కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

"డీజీపీ ఆదేశాలను తుంగలో తొక్కుతూ వ్యవహరిస్తున్న ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోకపోతే ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం పూర్తిగా చెదిరిపోతుంది," అని మండిపడుతున్నారు.


# కాంగ్రెస్‌లో రచ్చ రచ్చ.. మంత్రి సురేఖ ఇంటి మీదికి పోలీసులు..



అర్ధరాత్రి హైడ్రామా మంత్రి సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు మంత్రి ఇంటిపైకి వచ్చిన పోలీసులపై సురేఖ, ఆమె కూతురు సుస్మిత మండిపడ్డారు. వారిలో మహిళా పోలీసులు కూడా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హైడ్రామా కొనసాగుతుండగానే మాజీ ఓఎస్డీ సుమంత్‌ను తన వెంట కారులో ఎక్కించుకుని కొండా సురేఖ అక్కడినుంచి వెళ్లిపోయారు. కాంగ్రెస్‌లో అవినీతి రాజకీయం రచ్చకెక్కి రోడ్డునపడ్డది. మంత్రి కొండా సురేఖకు తెలియకుండానే ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్‌ను డిస్మిస్ చేసిన ప్రభుత్వం.. బుధవారం ఆమె ఇంటిమీదికి మఫ్టీలో పోలీసులను పంపింది. సుమంత్ మంత్రి ఇంట్లో ఉన్నారన్న సమాచారం మేరకు.. ఆయనను అరెస్ట్ చేసేందుకు తాము వచ్చామని టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. అయితే అందుకు మంత్రి ఒప్పుకోలేదు.ఈ సందర్భంగా సురేఖ, ఆమె కుమార్తె సుస్మితా పటేల్.. పోలీసులను గేటువద్దే అడ్డుకుని, వారితో వాగ్వాదానికి దిగారు. తమ ఇంటికి ఎందుకువచ్చారంటూ పోలీసులపై వారు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.మంత్రి సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు మంత్రి ఇంటిపైకి వచ్చిన పోలీసులపై సురేఖ, ఆమె కూతురు సుస్మిత మండిపడ్డారు. వారిలో మహిళా పోలీసులు కూడా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హైడ్రామా కొనసాగుతుండగానే మాజీ ఓఎస్డీ సుమంత్‌ను తన వెంట కారులో ఎక్కించుకుని కొండా సురేఖ అక్కడినుంచి వెళ్లిపోయారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి సురేఖ వద్ద కాంట్రాక్టు పద్ధతిలో ఓఎస్డీగా పనిచేస్తున్న సుమంత్‌ను పలు ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం మంగళవారం విధుల నుంచి తొలగించింది. అయితే మంత్రినైన తనకు సమాచారం ఇవ్వకుండానే సుమంత్‌ను ప్రభుత్వం తొలగించడంపై మంత్రి సురేఖ ఆగ్రహంతో ఉన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న దక్కన్ సిమెంట్ నుంచి డబ్బులు డిమాండ్ చేసేందుకు సుమంత్ గన్‌తో బెదిరించారన్న ఆరోపణల నేపథ్యంలో కేసు నమోదు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం నుంచే సుమంత్ కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలో సుమంత్ మంత్రి ఇంట్లో ఉన్నారన్న సమాచారం మేరకు జూబ్లీహిల్స్‌లోని సురేఖ నివాసానికి బుధవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు వచ్చారు. మఫ్టీలో ఉన్న వారిని గేటు వద్దే అడ్డుకున్న మంత్రి సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత.. పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ ఇంటికి ఎందుకు వచ్చారంటూ నిలదీశారు. పోలీసులను ఇంట్లోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. సురేఖ కూతురు సుస్మిత టాస్క్‌ఫోర్స్‌పోలీసులతో వాగ్వాదానికి దిగారు. 'ఏమిటిది? ఎక్కడున్నం? కాంగ్రెస్ గవర్నమెంట్‌లో ఉన్నమా? మరో గవర్నమెంట్‌లో ఉన్నమా? రాత్రిపూట ఇకడికి ఎందుకువచ్చిండ్రు? ఏమనుకుంటున్నరు? మీకు పర్మిషన్ ఎవరిచ్చిండ్రు? పోలీసులే అయితే మఫ్టీలో ఎందుకొచ్చిండ్రు? ఆయన (సుమంత్) ఏం తప్పు చేసిండని ఇకడికి వచ్చిండ్రు? మీ దగ్గర ఆయన బెదిరించినట్టు ఆధారాలుంటే వీడియోనైనా చూపెట్టండి? రాత్రిపూట మా ఇంటికి పోలీసులను పంపుడు.. ఆ మూలకు, ఈ మూలకు కాపలా పెట్టుడు.. ఏందిది? ఏమనుకుంటున్నరు?' అని పోలీసులతోవాగ్వాదానికి దిగారు.'అందరూకలిసికుట్ర చేస్తున్నరు'సుమంత్‌పై వరంగల్‌లో కేసు నమోదైందని పోలీసులు తెలుపగా.. ఎవరు ఫిర్యాదు చేశారంటూ సుస్మిత ప్రశ్నించారు.హుజూర్‌నగర్ బెదిరింపులకేసులోమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిఫిర్యాదుమేరకే వచ్చామంటూపోలీసులు తెలుపడంతో.. సురేఖ అక్కడినుంచేఉత్తమ్‌కు ఫోన్ చేశారు. అయితే తానెలాంటి ఫిర్యాదూ చేయలేదని మంత్రి తెలుపడంతో సురేఖ పోలీసులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి కుమార్తె ముఖ్యమంత్రిని, ఆయన చుట్టూ ఉన్న నేతలపై సంచలన ఆరోపణలు చేశారు. బీసీలమైన తమపై రెడ్లు అందరూ కలిసి కుట్ర చేస్తున్నారని, తమ కుటుంబంపై పగబట్టారని తీవ్ర విమర్శలు గుప్పించారు. నేరుగా ముఖ్యమంత్రి పేరునే ప్రస్తావిస్తూ ఆరోపణలకు దిగారు. 'సీఎం చుట్టూ ఉన్న ఫహీమ్ లాంటి నేతల సంగతేంది? వాళ్ల మీద చర్యలు తీసుకోరుకానీ, అమాయకుడైన సుమంత్‌ను అరెస్టు చేసేందుకు వస్తారా?' అంటూ ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సోదరులపైనా మంత్రి కుమార్తె మండిపడ్డారు. 'తిరుపతిరెడ్డికి, కొండల్‌రెడ్డికి గన్‌మెన్లు ఎందుకు ఉన్నారు? వాళ్లు కాంగ్రెస్ పార్టీకి ఏం చేశారని వాళ్లకు గన్‌మెన్లను ఇచ్చారు? రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వేం నరేందర్‌రెడ్డి కుట్ర చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి చెప్తేనే రోహిన్‌రెడ్డి సుమంత్‌ను పిలిచాడు. ఆ రోజు ఆయన వెళ్లి వారితో మాట్లాడి వచ్చేశాడు. అంతకుమించి ఏమీ జరగలేదు. ఈ రోజు సుమంత్ మీద తప్పుడు కేసు పెట్టి.. కావాలని వేధిస్తున్నారు. ఇప్పుడు ఏకంగా మా ఇంటి మీదికే వచ్చారు' అంటూ సుస్మిత మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి తమ కుటుంబంపై ఎందుకు పడ్డాడని ప్రశ్నించారు. తాము బీసీలం కాబట్టే రెడ్లందరూ తమను టార్గెట్ చేశారని ఆరోపణలు చేశారు.మంత్రి కార్లో వెళ్లిన సుమంత్‌రాత్రి పదిగంటలకు కొండా సురేఖ ఇంటివ ద్ద మొదలైన హైడ్రామా అర్ధరాత్రి వరకు కొనసాగింది. పోలీసులతో వాగ్వాదం కొనసాగుతుండగానే, మీడియా అక్కడికి చేరుకున్నది. మీడియా ముందే సురేఖ కుమార్తె సుస్మిత పోలీసులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సుమంత్ జోలికొస్తే ఎంతదూరమైనా వెళ్తామని హెచ్చరించారు. సుమంత్ విషయమై తాము చర్చించుకుని గురువారం తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె తెలిపారు. 'ఈ రోజు సుమంత్ మీద కేసుపెట్టి, అర్ధరాత్రి మా ఇంటికి పోలీసులను పంపి.. మా అమ్మను అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. లేకపోతే మహిళా పోలీసులనూ వెంట తీసుకురావాల్సిన అవసరమేంది?' అని సుస్మిత ఆందోళన వ్యక్తంచేశారు. ఆ ఉద్రిక్తత మధ్యలోనే సుమంత్‌ను తన కార్లో ఎక్కించుకుని సురేఖ అక్కడినుంచి వెళ్లిపోయారు. అయి తే సుమంత్‌ను తోడ్కొని అర్ధరాత్రి వేళ.. ఆమె మంత్రి పొన్నం ఇంటికి వెళ్లారని, పొన్నం అందుబాటులో లేకపోవడంతో ఆయన ఇంటినుంచి సురేఖ వెనుదిరిగారని సమాచారం.నెలరోజులుగా రాజకీయ కుంపటినెల రోజులుగా వరంగల్ కేంద్రంగా జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్ పార్టీలో కాక పుట్టిస్తున్నాయి. మేడారం పనుల విషయంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటికి, వరంగల్ జిల్లా మంత్రులు సురేఖ, సీతక్క మధ్య విభేదాలు పొడసూపాయి. అయితే పొంగులేటికి తోడుగా సీఎం రంగంలోకి దిగడంతో సీతక్క సైలెంటయ్యారు. కానీ, మంత్రి సురేఖ మాత్రం తన నిరసనను తెలియజేస్తూనే వచ్చారు. దేవాదాయ శాఖ మంత్రినైన తనకు తెలియకుండా టెండర్లు ఎలా ఖరారు చేస్తారంటూ ఆమె తన ఆగ్రహాన్ని బాహాటంగానే వ్యక్తపరిచారు. జిల్లా వ్యవహారాల్లో పొంగులేటి అతిజోక్యంపై విమర్శలు గుప్పించిన సురేఖ.. అధిష్ఠానానికీ ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటనకు, ఆమె దూరంగా ఉన్నారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం వరంగల్ పర్యటనకు వచ్చారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దశదిన కర్మకు ముఖ్యమంత్రి హాజరైనప్పటికీ, కొండా సురేఖ ఆ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఓరుగల్లు రాజకీయ రచ్చ కొనసాగుతుండగానే.. మంగళవారం సాయంత్రం సురేఖకు సమాచారం ఇవ్వకుండా ఆమె ఓఎస్డీని తొలగించడం, 24గంటలు గడవకముందే అరెస్టుకు సిద్ధమవడం.. అదీ ఏకంగా మంత్రి ఇంటిపైకే పోలీసులను పంపడం ఆసక్తికరంగా మారింది.

# అడ్డగోలుగా నర్సింగ్ స్కూళ్ల దందా!..


అన్నీ తానై ఓ మంత్రి సన్నిహితుడి చక్రం నర్సింగ్ విద్యలో అక్రమాల దందా చర్చనీయాంశమైంది. ఒక మంత్రికి సన్నిహితుడిగా ఉన్న వ్యక్తి ఇటీవల ఎనిమిది నెలల్లోనే 30కిపైగా నర్సింగ్ స్కూళ్లకు అనుమతులు పొందినట్టు తెలిసింది. నర్సింగ్ విద్యలో అక్రమాల దందా చర్చనీయాంశమైంది. ఒక మంత్రికి సన్నిహితుడిగా ఉన్న వ్యక్తి ఇటీవల ఎనిమిది నెలల్లోనే 30కిపైగా నర్సింగ్ స్కూళ్లకు అనుమతులు పొందినట్టు తెలిసింది. ఇందులో 20 స్కూళ్ల బిల్డింగ్‌లు ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఒకే వ్యక్తికి ఇన్ని స్కూళ్ల అనుమతులు ఇవ్వడంతో అధికారుల తీరు పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సదరు వ్యక్తి ఒక్కో స్కూలు అనుమతికి రూ.60 లక్షల వరకు ముట్టజెప్పి, మార్కెట్లో నర్సింగ్ స్కూళ్ల అనుమతులను రూ.కోటి నుంచి రూ.కోటీ 20 లక్షల వరకు అమ్మకానికి పెడుతున్నట్టు సమాచారం. ప్రభుత్వం నుంచి నర్సింగ్ స్కూళ్లకు అనుమతులు పొందాలంటే 100 పడకల సామర్థ్యం కలిగిన పేరెంట్ దవాఖానతో ఎంవోయూ చేసుకుని ఉండాలి.అనుమతి పొందాలనుకునే సంస్థ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్వోసీ పొందాలి. మౌలిక వసతులు, క్లినికల్ శిక్షణ, హాస్టల్, బస్సు సౌకర్యం, బోధనా



సిబ్బంది సరిపడా ఉండాలి. కాలేజీని ఏర్పాటుచేసిన రెండేండ్లలోగా సొంత భవనాన్ని కలిగి ఉండాలి. ఇవేవీ లేకుండానే సదరు వ్యక్తికి అనుమతులు మంజూరుకావడం గమనార్హం. ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.50 వేల వరకు స్కాలర్‌షిప్ వస్తుండటంతో ఎంతైనా ఖర్చు చేసి అనుమతి పొందాలని కొంతమంది రూ.కోటికిపైగా ముట్టజెప్తున్నట్టు తెలిసింది. సదరు మంత్రి సన్నిహితుడు ఏఉండాల్సిన ఏడు వరకు స్కూళ్లు జీవోలో తెలిపిన అడ్రస్‌లో లేవు. వీటన్నింటినీ మొయినాబాద్‌లోని ఒకే బిల్డింగ్‌లో నిర్వహిస్తున్నట్టు సమాచారం. దీంతోపాటు తనిఖీల సందర్భంగా ఆయా కాలేజీలు ఫేక్ ఫ్యాకల్టీని నియమించుకుని వారికి ఒక్కొక్కరికి రూ.3వేల వరకు ముట్టజెప్తున్నట్టు తెలిసింది.తనిఖీల సమయంలో బోధ నా సిబ్బంది స్వాన్ అఫిడవిట్ (జాయినింగ్ రిపోర్టు, ఆఫర్ లెటర్)ను తనిఖీ చేయాల్సి ఉండగా.. అధికారులు మాత్రం అంతా సవ్యంగా ఉన్నట్టు రిపోర్టు ఇస్తున్నట్టు ఆ రోపణలున్నాయి. ఫిర్యాదులు అందిన 23 స్కూళ్లతోపాటు రాష్ట్రంలో మరో 16 నర్సింగ్ స్కూళ్లదీ ఇదే పరిస్థితి. వనస్థలిపురంలో నిర్వహిస్తున్న ఒక నర్సింగ్ స్కూలు స్థానికంగా ఉన్న ఒక కార్పొరేట్ దావాఖానతో పేరెంట్ హాస్పిటల్‌గా ఒప్పందం కుదుర్చుకోగా, సదరు దవాఖాన నర్సింగ్ విద్యార్థులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నట్టు తెలిసింది. ఇందుకు ప్రతిఫలంగా సదరు కార్పొరేట్ దవాఖానా ఒక్కో విద్యార్థికి రూ.7వేలు చొప్పున యాజమాన్యానికి ముట్టజెప్తున్నట్టు తెలిసింది. బయటినుంచి నర్సులను నియమించుకుంటే వారికి రూ.15-20 వేల వరకు ఇవ్వాల్సి వస్తుందని ఈ ఎత్తుగడ వేసినట్టు సమాచారం.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 17 - 10 - 2025

## వావ్.. తిన్న తర్వాత నడిస్తే ఇన్ని లాభాలా..? వెంటనే మొదలు పెట్టేయండి మరీ..!




ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. భోజనం చేసిన తర్వాత చాలామంది నిద్రపోతుంటారు..కానీ, ఇది మంచి అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు నడిస్తే ఆరోగ్య ప్రయోజనాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు. భోజనం తర్వాత నడక బరువు తగ్గడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తిన్న వెంటనే నడవడం వల్ల క్యాలరీలు తగ్గిపోతాయి. ఇలా చేయడం వల్ల బరువు పెరగకుండా ఉంటారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది గుండెను బలపర్చడమే కాకుండా హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. జీర్ణ ఆరోగ్యం కూడా బాగుంటుంది పోషకాలు అందుతాయి. తిన్న తర్వాత నడవడం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. షుగర్ కూడా హఠాత్తుగా పెరగకుండా ఉంటుంది. తిన్న తరువాత వాకింగ్ చేయటం వల్ల ఆహారం కూడా తేలిగ్గా జీర్ణం అయిపోతుంది. రక్త ప్రసరణ కూడా మెరుగవుతుంది. తద్వారా మీ గుండె ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు.

## బీర్, విస్కీ తాగుతూ ఇలాంటి ఫుడ్ తింటున్నారా..? అయితే, మీ ఆరోగ్యానికి యమ డేంజర్..



మద్యం తాగుతూ ఏదో ఒక మంచింగ్ తీసుకోవటం కూడా దాదాపు అందరూ చేస్తుంటారు. అలా తాగుతున్న సమయంలో తినకూడని ఆహారాలు తినడం వల్ల అనేక రకాల ఇబ్బందులు పడుతుంటారు.. అయితే, మద్యం తాగుతూ కొన్ని ఆహారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగేటప్పుడు మంచింగ్‌లో ఎలాంటి పదార్థాలు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. ప్రస్తుత రోజుల్లో మద్యం అలవాటు ఒక స్టేటస్ సింబల్‌గా భావిస్తుటారు చాలా మంది. పార్టీలు, విందు, వినోదం, విషాదం సందర్భం ఏదైనా సరే..ముందు మందు ఉండాల్సిందే. మద్యం అలవాటు అనేది ఇప్పుడు చాలా మందికి ఒక సాధారణ అలవాటుగా మారిపోయింది. అయితే, మద్యం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలుసు. అయినా చాలా మంది దీనికి బానిసలుగా మారుతున్నారు. ఇకపోతే, మద్యం తాగుతూ ఏదో ఒక మంచింగ్ తీసుకోవటం కూడా దాదాపు అందరూ చేస్తుంటారు. అలా తాగుతున్న సమయంలో తినకూడని ఆహారాలు తినడం వల్ల అనేక రకాల ఇబ్బందులు పడుతుంటారు.. అయితే, మద్యం తాగుతూ కొన్ని ఆహారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగేటప్పుడు మంచింగ్‌లో ఎలాంటి పదార్థాలు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించే సమయంలో కొందరు పాలు తాగుతూ ఉంటారు. నిజానికి ఇలా చేయడం అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరికొంతమంది పాలతో తయారు చేసిన పదార్థాలను కూడా తింటూ ఉంటారు. ఇలాంటివి తినడం కూడా ఆరోగ్యానికి మంచికాదని నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగుతున్న సమయంలో ఇలాంటివి తినటం మానుకోవాలని చెబుతున్నారు. అలాగే, మద్యం తాగేటప్పుడు, ద్రాక్ష పండ్లను కూడా అస్సలు తినవద్దు అని చెబుతున్నారు. మద్యం తాగుతూ ఎట్టి పరిస్థితుల్లో జీడిపప్పుతో తయారుచేసిన ఆహారాలు, వేరుశనగలను తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇలాంటివి తినడం వల్ల గ్యాస్టిక్ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని చెబుతున్నారు. మరి కొంతమంది అయితే మందు తాగే క్రమంలో వేయించిన ఆహారాలు కూడా తీసుకుంటూ ఉంటారు.. ఇలాంటి ఆహారాల వల్ల మరిన్ని అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకున్నట్టే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు మందు తాగే వారు తప్పకుండా వీటిని దృష్టిలో పెట్టుకొని తినకుండా ఉండడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## గులకరాళ్లపై వాకింగ్ చేస్తే ఇన్ని లాభాలా..? ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



ఒళ్లంతా చెమటలు పట్టేలా కొంత మంది నడిస్తే అసలు ఏ మాత్రం అలిసిపోకుండా ఇంకొందరు నడుస్తుంటారు. మరికొందరు కాళ్లకు చెప్పులు, షూస్ వేసుకుని నడుస్తుంటారు. ఇంకొందరు చెప్పులు లేకుండా నడుస్తుంటారు. ఇలా వాకింగ్ విధానంలో దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. కానీ, గులకరాళ్లపై నడిస్తే ఏమౌతుందో తెలుసా..? ఇటీవలి కాలంలో ప్రజలందరికీ ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగింది. మంచి ఆరోగ్యం కోసం సరైన ఆహారంతో పాటుగా వ్యాయామం, ధ్యానం, యోగ వంటివి కూడా అలవాటు చేసుకుంటున్నారు. రోగాల బారిన పడకుండా ఉండేందుకు మరికొందరు వాకింగ్, జిమ్ కి వెళ్లి రకరకాల వర్కౌట్స్ చేస్తున్నారు. కానీ, ఎక్కువ మంది మాత్రం వ్యాయామం కోసం వాకింగ్ చేస్తుంటారు. ఇలా వాకింగ్‌లో కొంత మంది చాలా వేగంగా నడుస్తారు. మరి కొంత మంది చాలా నెమ్మదిగా నడుస్తుంటారు. ఒళ్లంతా చెమటలు పట్టేలా కొంత మంది నడిస్తే అసలు ఏ మాత్రం అలిసిపోకుండా ఇంకొందరు నడుస్తుంటారు. మరికొందరు కాళ్లకు చెప్పులు, షూస్ వేసుకుని నడుస్తుంటారు. ఇంకొందరు చెప్పులు లేకుండా నడుస్తుంటారు. ఇలా వాకింగ్ విధానంలో దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. కానీ, గులకరాళ్లపై నడిస్తే ఏమౌతుందో తెలుసా..? వాకింగ్‌లో అనేక పద్ధతులు ఉన్నాయి. అయితే, గులకరాళ్లపై కాళ్లకు చెప్పులు లేకుండా నడవటం వల్ల మనం ఊహించని లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గులక రాళ్లపై నడక వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఒత్తిడి తగ్గి మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీంతో శరీరంలోని విషాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. ఇది సాధారణంగా వ్యాయామంలా పనిచేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రోజువారీ గులకరాళ్ళతో నడవడం వల్ల వృద్ధులలో రక్తపోటు తగ్గుతుంది. గులకరాళ్లపై నడిస్తే బరువు తగ్గే ప్రక్రియ వేగవంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. గులకరాళ్లపై ఎలాంటి చెప్పులు, షూస్ లేకుండా నడవడం వల్ల పాదాల్లోని నాడీ ముద్రలను ఉత్తేజితం చేసి రక్త ప్రసరణను పెంచుతుంది. పాదాల నొప్పులు, మోకాళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. రుమాటిక్ వ్యాధులను నివారిస్తుంది. ఇది ఒక విధంగా ఎలాంటి ఖర్చు లేకుండా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ప్రకృతి వైద్యంలా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాబట్టి, అందుబాటులో ఉన్నవారు ప్రతి రోజు 10 నిమిషాలు గులకరాళ్లపై నడవటం అలవాటు చేసుకోవటం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

## లీచీ ఇలా తిన్నారంటే అసలుకే ఎసరు ఖాయం..! ఖాళీ కడుపుతో అస్సలొద్దు..



అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది.. అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది.

లిచీలో 82 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి, చర్మానికి కూడా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది. లిచీలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. లిచీలో 82 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి, చర్మానికి కూడా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది. లిచీలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

లిచీ తినడం వల్ల చర్మం మెరుపు సంతరించుకుంటుంది. ఇది చర్మానికి కూడా మేలు చేసే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. అయితే దీనిని సరైన సమయంలో తీసుకుంటేనే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. లిచీ తినడం వల్ల చర్మం మెరుపు సంతరించుకుంటుంది. ఇది చర్మానికి కూడా మేలు చేసే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. అయితే దీనిని సరైన సమయంలో తీసుకుంటేనే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

చాలా మంది ఖాళీ కడుపుతో లిచీ తింటారు. కానీ ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు లభించవు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లిచీని అల్పాహారం తర్వాత 1 గంట లేదా భోజనానికి 1-2 గంటల ముందు తినాలి. ఇలా లిచీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేస్తుంది. ఇది ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపదు. చాలా మంది ఖాళీ కడుపుతో లిచీ తింటారు. కానీ ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు లభించవు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లిచీని అల్పాహారం తర్వాత 1 గంట లేదా భోజనానికి 1-2 గంటల ముందు తినాలి. ఇలా లిచీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేస్తుంది. ఇది ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపదు.

లీచీలు తీపిగా, జ్యూసీగా, ఎరుపు రంగులో భలే రుచికరంగా ఉంటాయి. అందుకే కొంతమంది ఒకేసారి ఎక్కువ లీచీలను తింటారు. కానీ ఆ తర్వాత మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. అందువల్ల రోజుకు 10-15 లిచీల కంటే ఎక్కువ తినకూడదు. లీచీలు తీపిగా, జ్యూసీగా, ఎరుపు రంగులో భలే రుచికరంగా ఉంటాయి. అందుకే కొంతమంది ఒకేసారి ఎక్కువ లీచీలను తింటారు. కానీ ఆ తర్వాత మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. అందువల్ల రోజుకు 10-15 లిచీల కంటే ఎక్కువ తినకూడదు.



# "సంతాన లేమి సమస్యలు"

ప్రస్తుతం చాలా మంది ఉన్నత చదువులు చదువుతున్నారు. ఉద్యోగాలు చేస్తూ, ఉన్నత పదవులు అందుకుంటున్నారు. ఇలా చదువులు, కెరీర్ ధ్యాసలో పడటం వల్ల పెళ్లి ఆలస్యంగా చేసుకుంటున్నారు. ఒకవేళ చేసుకున్న తర్వాత సంతానం కనటాన్ని వాయిదా వేసుకుంటున్నారు. జీవితంలో స్థిరపడ్డ తర్వాతే పిల్లలను కనాలని భావిస్తున్నారు. తర్వాత సంతానం కలగక డాక్టర్లు, ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. మరి, ఈ పరిస్థితికి కారణలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ఇప్పుడు ఉమ్మడి కుటుంబాలు కనుమరుగు కావటం, భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుండటం, పిల్లలను కన్న తర్వాత వారి ఆలనా పాలనా చూసుకునేవారు ఇంట్లో లేకపోవటం వంటివీ ఇలాంటి నిర్ణయం తీసుకోవటానికి పురికొల్పుతున్నాయం టున్నారు నిపుణులు. కెరీర్ పరంగా ఇది మంచిదే కావొచ్చు కానీ, ఆలస్యమవుతున్నకొద్దీ గర్భం ధరించటం కష్టమవ ుతుందని వివరిస్తున్నారు. రెండు మూడేళ్లు ప్రయత్నిస్తున్నా గర్భం ధరించకపోతే దంపతులు కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడినీ ఎదుర్కోవాల్సి వస్తుంటుందని హెచ్చరిస్తున్నారు. ఇది ఆందోళనకు దారితీయటమే కాదు, సంతానం కలగటంలోనూ ఇబ్బందులకు దారితీస్తుందని పేర్కొంటున్నారు.

రోజూ ఎన్ని లీటర్ల నీరు తాగాలి? - మోతాదుకు మించి తాగితే ఏమవుతుంది? నిపుణుల ఆన్సర్ ఇదే!

**ఆ దశ పరిమితమే :** మహిళల్లో సంతానం కలిగే దశ పరిమితం అని అంటున్నారు నిపుణులు. రజస్వల నుంచే ఇది మొదలైనప్పటికీ తొలినాళ్లలో అండం సరిగా విడుదల కాదని, నెలసరీ సక్రమంగా అవదని చెబుతున్నారు. అంటే, రెండు మూడేళ్ల తర్వాతే సంతానం కలిగే అవకాశముంటుందని వివరిస్తున్నారు. అంతేకాకుండా, మహిళల్లో సంతానం కలిగే అవకాశం 32 ఏళ్ల నుంచీ తగ్గుతూ వస్తుంటుందని, ఇది 37 ఏళ్లు తర్వాత గణనీయంగా పడిపోతుందని పేర్కొంటున్నారు. 40 ఏళ్ల వయసులోపు అండాశయాలు పనిచేయడం మానేస్తాయనిఅధ్యయనం పేర్కొంది.అదే, మగవారికి ఏ వయసులోనైనా సంతానాన్ని కనే సామర్థ్యముంటుందని భావిస్తుంటారని, ఇది నిజం కాదని అంటున్నారు. మగవారికీ వయసు మీద పడుతున్న కొద్దీ సంతానం కలిగే సామర్థ్యం తగ్గుతూ వస్తుందని, వీర్యం నాణ్యత, శుక్రకణాల సంఖ్య 35 ఏళ్ల తర్వాత తగ్గుముఖం పడుతుందని తెలియజేస్తున్నారు.

**ముందు నుంచే హెచ్చరికలు :** సంతానలేమితో బాధపడే మహిళల్లో రజస్వల నాటి నుంచే కొన్ని హెచ్చరిక సంకేతాలు కనిపిస్తాయంటున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలో నెలసరి సక్రమంగా రాకపోవచ్చని, చాలా త్వరగా కానీ, మరీ ఆలస్యంగా కానీ అవచ్చని చెబుతున్నారు. కొంత మందికి నెల కన్నా ఎక్కువ సమయం పట్టొచ్చని, మరికొందరికి కొన్ని నెలల తర్వాతా నెలసరి రావొచ్చని పేర్కొంటున్నారు. ఒకసారి రుతుక్రమం మొదలైతే ఎక్కువ కాలం కొనసాగొచ్చని తెలియజేస్తున్నారు.ఇన్సులిన్ నిరోధకత, ఊబకాయం, ముఖం లేదా శరీరంపై అసాధారణ జుట్టు పెరుగుదల, మొటిమలతో సంబంధం కలిగి ఉంటుందని అధ్యయనం పేర్కొంది. ఇలాంటి సమస్యలకు ప్రధానంగా హార్మోన్ల సమతుల్యత లోపించటం దోహదం చేస్తుందంటున్నారు. అండాశయాల్లో నీటితిత్తులు, అండం సరిగా విడుదల కాకపోవటం, చిన్నవయసులోనే అండాశయాలు పనిచేయటం మానెయ్యొచ్చని తెలియజేస్తున్నారు. ఇలాంటి సమస్యలకు చాలావరకూ రక్త పరీక్షలు, స్కానింగ్‌తో గుర్తించవచ్చని సూచిస్తున్నారు.



**ఇతర సమస్యలూ కూడా :** హార్మోన్ల మోతాదులు మామూలుగా ఉన్నా కూడా కొన్ని అవయవ సమస్యలూ సంతానం కలగటంలో ఇబ్బందులు రావొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందులో గర్భాశయం లోపలి పొరలు అయినా ఎండోమెట్రియం గర్భసంచి వెలుపలా పెరుగుతుందని, ఇది అండాశయాలను దెబ్బతీయొచ్చు, ఫెలోపియన్ గొట్టాలు మూసుకునేలా చేయొచ్చని వివరిస్తున్నారు. కొందరిలో కడుపులో వచ్చే క్షయ, కటిభాగంలో వచ్చే ఇతరత్రా సమస్యలూ గర్భధారణకు ఇబ్బంది కలిగించొచ్చని, మరికొందరిలో పుట్టుకతోనే గర్భాశయంలో లోపాలు ఉండొచ్చని పేర్కొంటున్నారు. స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థలో అండాశయాలు, గర్భాశయం, ఫెలోపియన్ నాళాలు, ఎండోక్రైన్ వ్యవస్థ వంటి అనేక రకాల అసాధారణతల వల్ల వంధ్యత్వం సంభవించవచ్చని అధ్యయనం పేర్కొంది.

**మగవారిలో ఇలా :** మగవారిలో క్రోమోజోమ్?ల లోపాలు, వృషణాలు కిందికి దిగకపోవటం, వృషణాల ఇన్‌ఫెక్షన్ వంటి సమస్యలు సంతానం కలగకపోవటానికి దారితీయొచ్చని నిపుణులు చెబుతున్నారు. వరిబీజం కూడా ఒక కారణం అంటున్నారు. అంతేకాకుండా, మద్యం తాగటం, సిగరెట్లు కాల్చటం, మాదక ద్రవ్యాల వ్యసనం వంటివీ వీర్యం నాణ్యత, పనితీరును దెబ్బతీయొచ్చని హెచ్చరిస్తున్నారు.

**ఉమ్మడిగా :** మహిళలు, పురుషులోనూ డయాబెటిస్, ఇతర దీర్ఘకాల సమస్యలూ సంతానలేమికి కారణమవుతుంటాయని నిపుణులు అంటున్నారు. అలాగే, ఒబెసిటీ కూడా పెద్ద ముప్పు కారకంగా చెబుతున్నారు. పురుగుమందులు, ప్లాస్టిక్స్,? వాహనాల నుంచి వెలువడే పొగ వంటి పర్యావరణ అంశాలూ సంతానం కలగకపోవటానికి దారితీస్తుంటాయని వివరిస్తున్నారు.

**చికిత్స శాస్త్రీయంగానే :** గర్భధారణకు ప్రయత్నిస్తున్నా సంతానం కలగకపోవటం మనసును కలచివేస్తుందని, కుంగుబాటుకు దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల శాస్త్రీయ పద్ధతిలో చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు. ఐవీఎఫ్ వంటి పద్ధతులు ఎంతో మేలు చేస్తాయని, ఆయా వ్యక్తులకు అనుగుణంగా చికిత్స చేయాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. భార్యాభర్తలు ఒకరినొకరు నిందించుకోకుండా కలిసికట్టుగా ప్రయత్నిస్తే సంతానభాగ్యాన్ని పొందటం పెద్ద కష్టమేమీ కాదంటున్నారు.

**ఎప్పుడు సమస్య :** సంతానం కోసం నిజంగా, తరచూ ప్రయత్నిస్తున్నప్పటికీ ఏడాది దాటినా గర్భం ధరించకపోతే సంతానలేమి సమస్యగా పరిగణిస్తారని అంటున్నారు నిపుణులు. దీనికి కారణం సుమారు 15 శాతం మహిళల్లో ఉంటే, దాదాపు 15 శాతం మగవారిలో ఉంటుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇద్దరినీ కలిపితే 15 శాతం వరకూ కారణం కనిపిస్తుందని తెలియజేస్తున్నారు. కొన్ని సార్లు ఎలాంటి కారణం లేకపోయినా సంతానం కలగకపోవచ్చని సూచిస్తున్నారు.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## న్యాచురల్ బ్రహ్మాస్త్రం.. చిన్న ముక్క తిన్నా చాలు.. చింతలేకుండగా జీవించొచ్చట..

అల్లంలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి.. అందుకే దీనిని సహజ ఔషధంగా పేర్కొంటారు. అల్లం వంట రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మసాలా దినుసైన అల్లం చిన్న ముక్కను పచ్చిగా నమలి తినొచ్చు.. అల్లంలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి.. అందుకే దీనిని సహజ ఔషధంగా పేర్కొంటారు. అల్లం వంట రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మసాలా దినుసైన అల్లం చిన్న ముక్కను పచ్చిగా నమలి తినొచ్చు.. ఇంకా అల్లం నీటిని త్రాగడం లేదా హెర్బల్ టీ, మామూలు టీతో రెగ్యులర్ గా తీసుకోవచ్చు.. వాస్తవానికి మసాలా దినుసు అల్లం మన వంటగదిలో ఒక ముఖ్యమైన భాగం.. అల్లం సహాయంతో అనేక రకాల వంటకాల రుచిని పెంచవచ్చు.. ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.. శరీరాన్ని రిపేర్ చేసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు వివరిస్తున్నారు. అల్లం తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయి..? ఆయర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..? ఈ కథనంలో తెలుసుకోండి..



### అల్లంలో ఎన్నో పోషకాలు..

అల్లంలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అల్లంలో జింజెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాల మంది.. దీంతోపాటు విటమిన్ బి3, విటమిన్ బి6, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫోలేట్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, నియాసిన్ వంటి పోషకాలు కూడా ఉన్నాయి..

### అల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలివే..

1. అల్లంలో ఉండే ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.. దీని కారణంగా జీర్ణక్రియ ప్రక్రియ సజావుగా సాగడంతోపాటు.. గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను నివారిస్తుంది.

2. అల్లం విటమిన్ సి కి మంచి మూలం.. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఇది వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది.

3. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తాయి.

4. అల్లం క్రమంగా తినడం వల్ల.. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది.

5. అల్లం వేడిని ఉత్పత్తి చేసి.. జలుబు, దగ్గును నివారించడంలో సహాయపడుతుంది.

6. అల్లం రెగ్యులర్ గా తీసుకోవడం మంచిది.. ఇది మధుమేహ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది.

7. అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఆర్థరైటిస్ రోగులకు ఉపశమనం కలిగిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

8. అల్లం తీసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది.. ఇది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వంటి మానసిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

9. ఉదయాన్నే అల్లం లేదా అల్లం నీటిని తీసుకోవడం చాలా మంచిది

10. అయితే.. అల్లం ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు.. ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే.. అల్లం తీసుకునే ముందు వైద్య నిపుణులను సంప్రదించండి..

# మళ్లీ ప్రభుత్వ బ్యాంకుల విలీనం?.. త్వరలో కనుమరుగవనున్న ఐవోబీ, బీవోఐ, బీవోఎం!

భారతీయ బ్యాంకింగ్ రంగంలో మరో విడుత ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాలకు సమయం ఆసన్నమైందా? ఇప్పటికే భారీ సంఖ్యలో పడిపోయిన సర్కారీ బ్యాంకులు.. ముమ్ముందు ఇంకా తగ్గిపోనున్నాయా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయిప్పుడు. కేంద్రంలో కొలువుదీరిన దగ్గర్నుంచి ప్రభుత్వ బ్యాంకుల విలీనాలపై దూకుడుగా వ్యవహరిస్తున్న మోదీ సర్కారు.. ఐవోబీ, బీవోఐ తదితర బ్యాంకులను కనుమరుగు చేయనున్న మోదీ సర్కారుభారతీయ బ్యాంకింగ్ రంగంలో మరో విడుత ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాలకుసమయం ఆసన్నమైందా? ఇప్పటికే భారీ సంఖ్యలో పడిపోయిన సర్కారీ బ్యాంకులు.. ముమ్ముందు ఇంకా తగ్గిపోనున్నాయా?అంటేఅవుననేసమాధానాలే వినిపిస్తున్నాయిప్పుడు. కేంద్రంలో కొలువుదీరిన దగ్గర్నుంచి ప్రభుత్వబ్యాంకులవిలీనాలపై దూకు డుగా వ్యవహరిస్తున్న మోదీ సర్కారు.. ఇదివరకే చాలా బ్యాంకులను ఏకం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ఎస్‌బీహెచ్) సహా 5 అనుబంధసంస్థలు,భారతీయ మహిళా బ్యాంక్‌కలిసిపోయినసంగతీ విదితమే. ఇక ఆంధ్రా, కార్పొరేషన్, దేనా, విజయా, ఓబీసీ, యూబీఐ, సిండికేట్, అలహాబాద్ వంటి ఇంకొన్ని బ్యాంకులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా, ఇండియన్ బ్యాంకుల్లోకి చేర్చింది. అలాగే ఇప్పుడు మరికొన్ని బ్యాంకులు కనుమరుగవబోతున్నాయని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. చిన్న




స్థాయిలో ఉన్న బ్యాంకులను పెద్ద వాటిలో కలిపేయాలని చూస్తున్న కేంద్రం.. ఇందుకు 2027 మార్చి 31ని డెడ్‌లైన్‌గా పెట్టుకున్నట్టు సమాచారం.ఇదీ సంగతి..ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ (ఐవోబీ), సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సీబీఐ), బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీవోఐ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీవోఎం)లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ), ఎస్బీఐల్లో విలీనం కావచ్చని తెలుస్తున్నది. ఈ మేరకు కేంద్ర క్యాబినెట్ స్థాయి సీనియర్ అధికారులు చర్చించి, ఆ తర్వాత ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంవో) పరిశీలనకు పంపే వీలుందని ఓ కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారి చెప్పారు. అలాగే ఈ అంశంపై అధికారిక ప్రకటన చేయడానికి ముందు అడ్డంకులేమైనా ఉంటే వాటిని తొలగించుకుంటే మంచిదన్న భావన కూడా కేంద్రంలో ఉందని తెలుస్తున్నది. గతంలో ఆయా బ్యాంకుల విలీనం సమయంలో రకరకాల ఇబ్బందులు ఎదురైనది తెలిసిందే. కాగా, దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను సంప్రదించినా.. ఎలాంటి స్పందన రాలేదని ఓ ప్రముఖ జాతీయ ఆంగ్ల వార్తా దినపత్రిక స్పష్టం చేసింది.గతంలో..2017 నుంచి 2020 మధ్య కేంద్ర ప్రభుత్వం 14 చిన్నస్థాయి ప్రభుత్వ రంగ బ్యాంకులను 6 పెద్ద ప్రభుత్వ బ్యాంకుల్లో విలీనం చేసింది. ఇక ఐడీబీఐ బ్యాంక్‌లో కేంద్ర ప్రభుత్వం వాటాను ఉపసంహరించుకోవడంతో ఆ వాటాను ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసీ) కొనుగోలు చేసింది. సదరు బ్యాంక్‌ను పూర్తిగా ప్రైవేట్‌పరం చేయడానికి మోదీ సర్కారు కసరత్తు చేస్తున్నదీ విదితమే. ఇలా 2017లో 27గా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్య ఇప్పుడు 12కు దిగొచ్చింది. ఈ 12ను కూడా ఇంకా తగ్గించాలనే దిశగా కేంద్రం వెళ్తుండటం గమనార్హం. మొత్తానికి ఓవైపు ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణలతో, మరోవైపు సర్కారీ కంపెనీల నుంచి భారీగా డివిడెండ్లను పుచ్చుకుంటూ ఖజానాను నింపుకుంటున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. ఇలా ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉనికిని కూడా ప్రశ్నార్థం చేస్తున్నదన్న విమర్శలను ఎదుర్కొంటున్నది. ఆర్థిక సంస్కరణల పేరిట సర్కారీ బ్యాంకులను విలీనాల బాట పట్టిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో పడుతుందన్న వాదనలూ వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సర్కారీ కొలువులు తగ్గిపోవడం, నిరుద్యోగం పెచ్చుమీరే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రూపాయికే నెల రోజులు ఫ్రీ.. బీఎస్ఎన్ఎల్ దివాలీ ఆఫర్

ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్..దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని కొత్త 4జీ యూజర్లకు నెలరోజులపాటు ఉచితంగా సర్వీసులు అందించనున్నట్టు ప్రకటించింది. ఇందుకోసం రూపాయి చార్జీని విధించనున్న ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ . దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని కొత్త 4జీ యూజర్లకు నెలరోజులపాటు ఉచితంగా సర్వీసులు అందించనున్నట్టు ప్రకటించింది. ఇందుకోసం రూపాయి చార్జీని విధించనున్నది. వచ్చే నెల 15 వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ కేవలం కొత్త కస్టమర్లకు మాత్రమే వర్తించనున్నదని ఒక ప్రకటనలో వెల్లడించింది. నూతన కస్టమర్లకు 30 రోజులపాటు అన్‌లిమిటెడ్ వాయిస్‌కాల్స్, రోజు 2జీబీ డాటా, 100 ఎస్ఎంఎస్‌లు, సిమ్‌ను ఉచితంగా అందించనున్నట్టు పేర్కొంది.ఇలాంటి ఆఫర్ ఆగస్టు నెలలో ప్రకటించడంతో నూతన కస్టమర్ల నుంచి విశేష స్పందన లభించిందని, దీంతో కొత్తగా 1.38 లక్షల మంది మొబైల్ సబ్‌స్క్రైబర్లు చేరారని తెలిపింది. నూతన కస్టమర్లకు 4జీ అనుభవం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నూతన ఆఫర్‌ను తెరపైకి తీసుకొచ్చినట్టు బీఎస్ఎన్ఎల్ సీఎండీ ఏ రాబర్ట్ జే రవి తెలిపారు.

# క్రోమ్ యూజర్లకు గూగుల్ గుడ్‌న్యూస్.. నోటిఫికేషన్లకు చెక్‌పెట్టేలా సరికొత్త ఫీచర్..!




టెక్ దిగ్గజం గూగుల్ యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. కంపెనీకి చెందిన క్రోమ్ బ్రౌజర్‌లో సరికొత్త ఫీచర్‌ను పరిచయం చేసింది. కొత్తగా స్మార్ట్ అలర్ట్ కంట్రోలర్ ఫీచర్‌ను జోడించినట్లు వెల్లడించింది. ఈ ఫీచర్ యూజర్లు చాలాకాలంగా ఇంటరాక్ట్ అవ్వని వెబ్‌సైట్ల నుంచి వచ్చే నోటిఫికేషన్‌లను ఆటోమేటిక్‌గా ఆఫ్ చేయనున్నది. టెక్ దిగ్గజం గూగుల్ యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. కంపెనీకి చెందిన క్రోమ్ బ్రౌజర్‌లో సరికొత్త ఫీచర్‌ను పరిచయం చేసింది. కొత్తగా స్మార్ట్ అలర్ట్ కంట్రోలర్ ఫీచర్‌ను జోడించినట్లు వెల్లడించింది. ఈ ఫీచర్ యూజర్లు చాలాకాలంగా ఇంటరాక్ట్ అవ్వని వెబ్‌సైట్ల నుంచి వచ్చే నోటిఫికేషన్‌లను ఆటోమేటిక్‌గా ఆఫ్ చేయనున్నది. బ్రౌజింగ్‌లో తరుచూ అంతరాయం కలిగించే అనవసరమైన పాప్ అప్ వార్నింగ్స్‌ను తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. ఈ అప్‌డేట్‌ను ఆండ్రాయిడ్, డెస్క్‌టాప్ వెర్షన్‌లో విడుదల చేయనున్నది. క్రోమ్ ప్రస్తుతం ప్రైవసీ టూల్స్‌ను మరింత మెరుగుపరుస్తుంది.కొత్త ఫీచర్ విషయానికి వస్తే.. ఈ ఫీచర్ క్రోమ్ సేఫ్టీ చెక్ సిస్టమ్‌లో భాగమని బ్లాగ్‌పోస్ట్‌లో గూగుల్ పేర్కొంది. వెబ్‌సైట్స్‌ల నుంచి కెమెరా, లొకేషన్ వంటి అనుమతులను తొలగించింది. తాజాగా నోటిఫికేషన్ అనుమతిని ఆటోమేటిక్‌గా రద్దు అవుతాయి. ఇంటర్నల్ క్రోమ్ డేటా.. ఒకశాతం కంటే తక్కువ మంది వినియోగదారులు వాస్తవానికి వెబ్ నోటిఫికేషన్‌లతో ఇంటరాక్ట్ అవుతున్నారని పేర్కొంది. క్రోమ్ తాజాగా యూజర్ సౌలభ్యం కోసం ఆటోమేటిక్ నోటిఫికేషన్ నియంత్రణలను అమలు చేస్తోంది. ఈ మార్పు అన్ని వెబ్‌సైట్‌లకు సమానంగా వర్తించదని గూగుల్ స్పష్టం చేసింది. తక్కువ యూజర్ ఎంగేజ్‌మెంట్ ఉన్న.. హై నోటిఫికేషన్ అవుట్‌పుట్ ఉన్న సైట్‌లకు మాత్రమే నోటిఫికేషన్లు నిలిపివేయబడతాయని పేర్కొంది. వెబ్ యాప్‌లుగా యూజర్ ఇన్‌స్టాల్ చేసిన వెబ్‌సైట్‌ల నుంచి నోటిఫికేషన్‌లు ప్రభావితం కావని చెప్పింది. ఒక సైట్ నుంచి అనుమతులు రద్దు చేయబడితే.. క్రోమ్ ఈ విషయాన్ని యూజర్లకు తెలియజేస్తుంది.వినియోగదారులు ప్రైవసీకి వెళ్లడం, వెబ్‌సైట్లను తిరిగి ఓపెన్ చేసిన సందర్భంలో మళ్లీ నోటిఫికేషన్‌ను తిరిగి ప్రారంభించవచ్చని పేర్కొంది. ఈ ఫీచర్ పూర్తిగా వినియోగదారుల నియంత్రణలోనే ఉంటుందని చెప్పింది. వినియోగదారులు మార్పును కోరుకోకపోతే ఆటోమేటిక్‌గా రివోక్సేషన్ ఫీచర్‌ను కూడా పూర్తిగా నిలిచిపివేయవచ్చని చెప్పింది. ఫీచర్ టెస్టింగ్ సమయంలో నోటిఫికేషన్ ఓవర్‌లోడ్ గణనీయంగా తగ్గిందని.. యూజర్ క్లిక్స్‌పై ఎలాంటి ప్రతికూల ప్రభావం లేదని గూగుల్ చెబుతున్నది. ఆసక్తికర విషయం ఏంటంటే.. తక్కువ నోటిఫికేషన్స్ పంపే వైబ్‌సైట్స్ యూజర్ ఎంగేజ్‌మెంట్‌ను పెంచాయని.. దీనర్థం ఈ ఫీచర్ వినియోగదారులకు ఉపశమనం కలిగించడమే కాకుండా వెబ్‌సైట్‌లను మరింత ఆలోచనాత్మకంగా నోటిఫికేషన్‌లను పంపేలా ప్రోత్సహిస్తుందని గూగుల్ చెప్పుకొచ్చింది.

# ఎల్‌ఐసీ సరికొత్త ప్లాన్లు జన్ సురక్ష, బీమా లక్ష్మి పాలసీలు పరిచయం



ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసీ).. బుధవారం రెండు సరికొత్త బీమా పాలసీలను పరిచయం చేసింది. కంపెనీ సీఈవో, ఎండీ ఆర్ దొరైస్వామి చేతులమీదుగా జన్ సురక్ష (యూఐఎన్: 512ఎన్388వీ01), బీమా లక్ష్మి (యూఐఎన్: 512ఎన్389వీ01) ప్లాన్లను ప్రారంభించింది. కాలవ్యవధి అంతటా కచ్చితమైన రాబడులు ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ బుధవారం రెండు సరికొత్త బీమా పాలసీలను పరిచయం చేసింది. కంపెనీ సీఈవో, ఎండీ ఆర్ దొరైస్వామి చేతులమీదుగా జన్ సురక్ష (యూఐఎన్: 512ఎన్388వీ01), బీమా లక్ష్మి (యూఐఎన్: 512ఎన్389వీ01) ప్లాన్లను ప్రారంభించింది. బీమాపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను ఎత్తివేసిన తర్వాత ఎల్‌ఐసీ నుంచి వచ్చిన పథకాలు ఇవే కావడం గమనార్హం. కాగా, ప్రస్తుతం మార్కెట్‌లో వడ్డీరేట్లు తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్న నేపథ్యంలో పాలసీదారులకు కాలవ్యవధి మొత్తంగా నమ్మకమైన రాబడులను అందించేలా ఈ ప్లాన్లను ఎల్‌ఐసీ రూపొందించడం విశేషం. ఇక ఈ రెండు ప్లాన్లలోనూ పూర్తిగా మూడేండ్లపాటు ప్రీమియంలను చెల్లించినైట్టైతే ఆటో కవరేజీ సదుపాయం కూడా ఉన్నది. ఎల్‌ఐసీ విడుదల చేసిన ఓ ప్రకటన ఆధారంగా పాలసీల వివరాల్లోకి వెళ్తే.

# గోల్డ్ ఈటీఎఫ్‌లు భళా

దేశీయంగా గోల్డ్ ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు)కు మదుపరుల నుంచి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తున్నది. స్టాక్ మార్కెట్ పెట్టుబడులపై రాబడులు బలహీనంగా ఉన్న నేపథ్యంలో గత నెల సెప్టెంబర్‌లోనైతే మునుపెన్నడూ లేనివిధంగా పెట్టుబడుల ప్రవాహం జరిగింది. దేశీయంగా గోల్డ్ ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు)కు మదుపరుల నుంచి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తున్నది. స్టాక్ మార్కెట్ పెట్టుబడులపై రాబడులు బలహీనంగా ఉన్న నేపథ్యంలో గత నెల సెప్టెంబర్‌లోనైతే మునుపెన్నడూ లేనివిధంగా పెట్టుబడుల ప్రవాహం జరిగింది. దీంతో అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) రికార్డు స్థాయిలో 10 బిలియన్ డాలర్లను తాకింది. నిజానికి నగలు, నాణేలు, కడ్డీలు వంటి సంప్రదాయ బంగారం కొనుగోళ్లకే ఎక్కువగా ఆసక్తి చూపే భారతీయులు.. ఇటీవలికాలంలో గోల్డ్ ఈటీఎఫ్‌ల వైపునకు మళ్లారు. ఈ సెప్టెంబర్‌లో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి ఏకంగా 902 మిలియన్ డాలర్లు లేదా 7.3 టన్నుల ఇన్‌ఫ్లో ఉండటం ఇందుకు నిదర్శనం. ఇది రూ.8,363 కోట్లకు సమానం. ఆగస్టులో ఇవి రూ.2,190 కోట్లే.ఈ క్రమంలో మొత్తం నిల్వలు 77.3 టన్నులకు చేరినట్టు ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) లెక్కలు చెప్తున్నాయి. ఇక ఈ ఏడాదిలోనే ఇప్పటిదాకా వచ్చిన పెట్టుబడుల విలువ 2.18 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ఇంతకుముందెప్పుడూ ఈ స్థాయిలో లేదని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి. 2024లో 1.28 బిలియన్ డాలర్లుగా, 2023లో 295.3 మిలియన్ డాలర్లుగా, 2022లో కేవలం 26.8 మిలియన్ డాలర్లుగానే ఉండటం గమనార్హం.డాలర్‌తో పోల్చితే పతనమవుతున్న రూపాయి మారకం విలువ,రాజకీయ-భౌగోళిక ఉద్రిక్తతలు, అమెరికా టారిఫ్‌లు.. ఇవన్నీ కూడాఇన్వెస్టర్లకువారి పెట్టుబడులకు సురక్షితసాధనంగాగోల్డ్ ఈటీఎఫ్‌లనుమార్చాయనిడబ్ల్యూజీసీ అంటున్నది. అలాగే పరుగులు పెడుతున్న పసిడి ధరలు కూడా ఓ కారణంగానే చూపుతున్నది.గడిచినఏడాది కాలంలో భారతీయ మార్కెట్‌లో పుత్తడి రేటు 60 శాతం ఎగిసింది. ప్రస్తుతం 24 క్యారెట్ గోల్డ్ ధర 10 గ్రాములు రూ.1.26 లక్షలుగా ఉన్నది. అయితే ధరలు తగ్గితే గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి మరిన్నిపెట్టుబడులురావచ్చన్న అభిప్రాయాన్నినిపాన్‌ఇండియా మ్యూచువల్ ఫండ్ మేనేజర్ విక్రమ్ ధవాన్ వ్యక్తం చేస్తున్నారు.భారతీయుల వద్ద 34 వేల టన్నుల గోల్డ్‌భారతీయులు వేలాది టన్నుల బంగారాన్ని కలిగివున్నారు. వీరి వద్ద ప్రస్తుతం 34,600 టన్నులు ఉన్నట్టు మోర్గాన్ స్టాన్లీ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. వీటి విలువ 3,785 బిలియన్ డాలర్లు(మన కరెన్సీలో రూ.3 లక్షల కోట్ల కోట్లు). దేశ జీడీపీలో బంగారం వాటా 88.8 శాతంగా ఉన్నది.





ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ ధర 4,056 డాలర్లుగా ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా బంగారం వినిమయంలో అతిపెద్ద దేశాల్లో కొనసాగుతున్న భారత్‌లో పుత్తడిని ఆభరణంగాను, పెట్టుబడులు పెట్టడానికి అత్యధికంగా కొనుగోళ్లు జరుపుతారు.

# పవర్ మెక్‌కు 2,500 కోట్ల ఆర్డర్




పవర్ మెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ మరో భారీ ఆర్డర్‌నుచేజిక్కించుకున్నది. విద్యుత్ పరికరాల తయారీ సంస్థ భెల్ నుంచి రూ.2,500 కోట్ల విలువైన ఆర్డర్ లభించినట్టు సంస్థ వెల్లడించింది. పవర్ మెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ మరో భారీ ఆర్డర్‌ను చేజిక్కించుకున్నది. విద్యుత్ పరికరాల తయారీ సంస్థ భెల్ నుంచి రూ.2,500 కోట్ల విలువైన ఆర్డర్ లభించినట్టు సంస్థ వెల్లడించింది.మంచిర్యాల జిల్లాలో జైపూర్ వద్ద సింగరేణి నిర్మించతలపెట్టిన 2 వేల మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌నకు సంబంధించి ఈ ఆర్డర్ పొందినట్టు కంపెనీ సీఎండీ సజ్జ కిశోర్ తెలిపారు.

# హైదరాబాద్‌లో ఐటీసీ మరో హోటల్




హైదరాబాద్‌లో మరో హోటల్‌ను ప్రారంభించబోతున్నట్టు ఐటీసీ హోటల్స్ ప్రకటించింది. ఇప్పటికే నగరంలో రెండు హోటళ్లను నిర్వహిస్తున్న సంస్థ.. తాజాగా వెల్కమ్‌హోటల్ బ్రాండ్‌తో దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొంది. హైదరాబాద్‌లో మరో హోటల్‌ను ప్రారంభించబోతున్నట్టు ఐటీసీ హోటల్స్ ప్రకటించింది. ఇప్పటికే నగరంలో రెండు హోటళ్లను నిర్వహిస్తున్న సంస్థ.. తాజాగా వెల్కమ్‌హోటల్ బ్రాండ్‌తో దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొంది.హైదరాబాద్‌తోపాటు ఏపీలోని నెల్లూరులో నెలకొల్పనున్న ఈ హోటళ్లను డీఎస్ఆర్ హాస్పిటాల్టీ సర్వీసెస్ నిర్వహించనున్నది. హైదరాబాద్‌లో 117 గదులు, నెల్లూరులో 127 గదులతో హోటళ్లను ఏర్పాటు చేస్తున్నట్టు ఐటీసీ హోటల్స్ లిమిటెడ్ ఎండీ అనిల్ చద్దా తెలిపారు

# కంటెంట్ క్రియేటర్లకు మెటా గుడ్‌న్యూస్.. కొత్తగా ఆటో ట్రాన్స్‌లేట్ ఫీచర్ తీసుకొచ్చిన కంపెనీ..!




సోషల్ మీడియా యూజర్లకు మెటా కంపెనీ గుడ్‌న్యూస్ చెప్పింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో వివిధ దేశాలకు చెందిన రీల్స్ వస్తుంటాయి. దాంతో భాష అర్థం కాక ఇబ్బందిపడుతుంటారు. తాజాగా ఈ సమస్యకు మెటా కంపెనీ చెక్ పెట్టింది. హిందీ, పోర్చుగీస్ భాషలకు కూడా ఏఐ ఆధారిత వీడియో టాన్స్‌లేట్ ఫీచర్‌ను రిలీజ్ చేసింది. సోషల్ మీడియా యూజర్లకు మెటా కంపెనీ గుడ్‌న్యూస్ చెప్పింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో వివిధ దేశాలకు చెందిన రీల్స్ వస్తుంటాయి. దాంతో భాష అర్థం కాక ఇబ్బందిపడుతుంటారు. తాజాగా ఈ సమస్యకు మెటా కంపెనీ చెక్ వీడియోలను ఆటోమేటిక్‌గా డబ్ చేయగలిగే అవకాశం ఉంటుంది. రీల్ వ్యూయర్స్ వారికి కావాల్సిన లాంగ్వేజ్‌లో రీల్స్‌ను చూడగలిగే అవకాశం ఉంటుంది. ఈ ఫీచర్‌ను మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ ఓ వీడియో ద్వారా ప్రకటించారు. ప్రస్తుతం రీల్స్ ట్రాన్స్‌లేట్ హిందీ, పోర్చుగీస్, ఇంగ్లిష్, స్పానిష్ భాషల్లో అందుబాటులో ఉందని.. భవిష్యత్‌లో మరిన్ని భాషలో జోడించనున్నట్లు పేర్కొన్నారు.ఏఐ ద్వారా ట్రాన్స్‌లేట్ చేసిన వీడియోను యూజర్లు చూస్తున్నారని తెలియజేసేందుకు ట్రాన్స్‌లేటెడ్ విత్ మెటా ఏఐ అనే ట్యాగ్ ప్రతి ట్రాన్స్‌లేట్ రీల్‌లో కనిపిస్తుంది. ఈ ఫీచర్ లాంగ్వేజ్ అవరోధాన్ని ఛేదించడమే కాకుండా సృష్టికర్తలు ప్రపంచవ్యాప్తంగా ఇతర వ్యూయర్స్‌ను చేరుకునేందుకు సహాయపడుతుందని మెటా కంపెనీ చెబుతున్నది. చాలామంది కంటెంట్ క్రియేటర్లు ప్రపంచవ్యాప్తంగా వ్యూయర్స్‌ను చేరుకోవాలనుకుంటున్నారని.. వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ భాషల్లో రీల్స్‌ను సులభంగా షేర్ చేసుకునేలా ఫీచర్స్‌ను ప్రారంభించినట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. మెటా ఫీచర్ క్రియేటర్ వాయిస్, టోన్‌ను గుర్తించి దాన్ని మరో లాంగ్వేజ్‌లోకి ట్రాన్స్‌లేట్ చేస్తుంది. దాంతో వీడియో క్రియేటర్ కొత్త భాషలో మాట్లాడుతున్నట్లుగా చూపిస్తుంది. క్రియేటర్లు లిప్ సింక్‌ను చేయొచ్చు. వ్యూయర్స్‌కు ట్రాన్స్‌లేట్ వద్దు అనే ఆప్షన్ సైతం ఉంటుంది. దాంతో లాంగ్వేస్ మారకుండా ఉంటుంది.ఈ ఫీచర్ అన్ని ఇన్‌స్టాగ్రామ్ పబ్లిక్ అకౌంట్స్, వెయ్యికంటే ఎక్కువ ఫాలోవర్స్ ఉన్న ఫేస్‌బుక్ క్రియేటర్లకు మాత్రమే అందుబాటులో ఉంది. మెటా ప్రారంభించింది. తాజాగా హిందీ, పోర్చుగీస్‌ను జోడించింది. కంపెనీ భారతదేశం, బ్రెజిల్‌ను లక్ష్యం చేసుకొని ఫీచర్‌ను తీసుకువచ్చింది. ఇది రీల్స్ క్రియేటర్స్‌ను కొత్త దేశాల్లో ప్రేక్షకులను చేరుకోవడానికి, రీల్స్ వ్యూయర్స్ సంఖ్యను పెంచుకునేందుకు సహాయపడుతుందని మెటా కంపెనీ పేర్కొంటుంది. కంపెనీ ఇప్పుడు రీల్స్‌లో క్యాప్షన్‌లు, టెక్ట్స్ స్టిక్కర్‌ల కోసం ట్రాన్స్‌లేట్ ఫీచర్స్‌న్‌ను విడుదల చేస్తోందని మెటా కంపెనీ చెబుతున్నది. వినియోగదారులు త్వరలో రీల్స్‌లో టెక్స్ట్‌లో ట్రాన్స్‌లేట్ చేసేందుకు ఆప్షన్ ఉంటాయని.. వారి సొంత భాషలోనూ టెక్స్‌ను చూసేందుకు వీలుంటుంది. మిలియన్ల మంది యూజర్లు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌ను ఉపయోగిస్తున్న భారత్‌లో హిందీ కంటెంట్ క్రియేటర్లకు ఈ ఫీచర్ గేమ్ ఛేంజర్‌గా పేర్కొంటున్నారు. ఇకపై రీల్ కేవలం ఒక భాషకే పరిమితం కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో వినే అవకాశం ఉంటుంది.




## రెబల్ ఫ్యాన్స్ బీ రెడీ.. కాటేరమ్మ కొడుకు మళ్లీ వస్తున్నాడు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులకు గుడ్ న్యూస్. రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 23న అభిమానులకు అదిరిపోయే ట్రీట్ రాబోతుంది. ప్రభాస్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'సలార్: పార్ట్ 1 సీజ్‌ఫైర్' మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. దీనికి సంబంధించి హొంబలే ఫిలిమ్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2023 డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను అందుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా రీ రిలీజ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. 'సలార్' మాత్రమే కాకుండా ప్రభాస్ నటించిన 'ఈశ్వర్', 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'పౌర్ణమి' వంటి చిత్రాలు కూడా రీ రిలీజ్ కాబోతున్నట్లు తెలుస్తుంది.

## 19న అసలు సీక్రెట్ బయటపడుతుంది

సక్సెస్, ఫ్లాప్స్‌లతో సంబంధం లేకుండా ప్రజెంట్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యంగ్ బ్యూటీ శ్రీలీల.. తాజాగా తన ఇన్‌స్టా వేదికగా ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. ఓ స్టైలిష్ పోస్టర్ షేర్ చేస్తూ.. 'రెడీ.. స్టడీ.. ఫైర్.. ఏజెంట్ మిర్చిగా శ్రీలీల' అనే కోట్స్ పెట్టింది. ఇందులో బ్లాక్ కాస్ట్యూమ్, గాగుల్స్‌తో కనిపించిన శ్రీలీల లుక్ చూసి ఒక్కసారిగా షాక్ అవుతున్నారు ఫ్యాన్స్. అంతే కాకుండా.. ఈ పోస్ట్‌కు 'అక్టోబర్ 19న అసలు సీక్రెట్ బయటపడుతుంది' అనే క్యాప్షన్ జత చేయడంతో ఇది సినిమాకి సంబంధించిన పోస్టరా? లేక వెబ్ సిరీస్ ప్రమోషనా? అంటూ చర్చలు స్టార్ట్ చేశారు ప్రేక్షకులు. అయితే.. ఇండస్ట్రీ నుంచి అందుకున్న సమాచారం మేరకు ఇది ఓ హిందీ ప్రాజెక్ట్ అయ్యే అవకాశం ఉందట. ఈ ప్రాజెక్ట్‌తో శ్రీలీల పాన్ ఇండియా స్థాయిలో అడుగుపెట్టనున్నట్లు తెలుస్తుండగా.. ఇది ఆమె కెరీర్‌కు కీలక మలుపు కావచ్చని టాక్. ప్రజెంట్ ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. శ్రీలీల లుక్‌కు ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్. కాగా.. అసలు ఏజెంట్ మిర్చి రహస్యం ఏంటీ.. అక్టోబర్ 19న ఏం జరగబోతున్నది అనేది త్వరలో తెలియనుంది.



## కాంతారను కాపాడిన కోర్టు తీర్పు




బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తున్న కాంతార చాప్టర్ 1 ఏ లెజెండ్ ఇంకా థియేటర్ రన్ బలంగా కొనసాగిస్తూనే ఉంది. తెలుగులో నెమ్మదించినప్పటికీ మళ్లీ దీపావళికి పికప్ అవుతుందన్న నమ్మకం బయ్యర్లలో కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా విడుదలకు ముందు కర్ణాటక ప్రభుత్వం తీసుకొచ్చిన ధరల నియంత్రణ జిఓ మీద హొంబాలే ఫిలిమ్స్ తో పాటు మల్టీప్లెక్స్ అసోసియేషన్ కోర్టుకు వెళ్లడం, వాళ్లకు అనుకూలంగా వాయిదా తీర్పు రావడం చేసిన మేలు అంతా ఇంతా కాదు. ఇప్పటిదాకా శాండల్ వుడ్ లో కాంతారా చాప్టర్ 1 వసూలు చేసిన గ్రాస్ సుమారు 160 కోట్లకు పైనే ఉంటుందని అక్కడి ట్రేడ్ రిపోర్ట్. ఒకవేళ జిఓ యధాతథంగా అమలైపోయి టికెట్ రేట్ 200, 236 రూపాయలు మించకపోయి ఉంటే ఇప్పుడొచ్చిన మొత్తంలో కనీసం 50 కోట్లకు పైగా చిల్లు పడేదని ఓపెన్ గా చెప్పేస్తున్నారు. అంటే ఒక పెద్ద ఏరియాకు పాడుకున్నంత సొమ్ము ఇది. ఈ రకంగా చూసుకుంటే న్యాయస్థానం జడ్జ్ మెంట్ వల్ల కాంతారా చాలా పెద్ద ప్రయోజనం పొందింది. ఎందుకంటే బెంగళూరు మల్టీప్లెక్సుల్లో స్క్రీన్లు, వసతులను బట్టి 500 నుంచి 2000 రూపాయల దాకా టికెట్ రేట్లు ఉన్నాయి. అవన్నీ తగ్గించుకోవాల్సి వచ్చేది. తీర్పుకు ముందు దాన్ని పాటించారు కూడా. ఆ కొంత టైంలోనే జనాలు తక్కువ ధరల్లో ఎంజాయ్ చేశారు. అయితే కోర్టు ఇచ్చింది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. త్వరలో జరగబోయే వాయిదాలో సిద్దరామయ్య సర్కార్ తమవైపు వాదనలతో సిద్ధంగా ఉంది. ఒకవేళ అవి బలంగా ఉంటే జీవో మళ్లీ తిరగదోడే అవకాశాలు లేకపోలేదు.

## అలాంటి సీన్స్ చేయడానికి భయపడ్డాను



బాలీవుడ్ యంగ్ హీరోయిన్ సోనమ్ బజ్వా వరుస సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్‌ను తన ఖాతాలో వేసుకుంటుంది. ఇటీవల 'హౌస్‌ఫుల్-5' మూవీతో సూపర్ హిట్ అందుకుంది.ప్రస్తుతం 'ఏక్ దివానే కి దివానీయత్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. హర్షవర్ధన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ అక్టోబర్ 21న విడుదల కానుంది. ఈ క్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనమ్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. "పంజాబ్‌లో అందరూ ఒకే అంటారా అని ఆలోచించి.. నేను బాలీవుడ్‌లో కొన్ని ఆఫర్‌లను వదులుకున్నాను.మా ఇంట్లో వాళ్ళు కూడా చూస్తారు కదా అనే మనస్తత్వం నాకు ఉంది. ఆ సమయంలో కిస్సింగ్ సీన్స్ చేయడానికి నేను చాలా భయపడ్డాను. ప్రజలు దానికి ఎలా స్పందిస్తారు? నన్ను మార్చిన నా కుటుంబం ఎలా స్పందిస్తారు? ఇది కేవలం సినిమా కోసమే అని నా కుటుంబం అర్థం చేసుకుంటుందా? అనే ప్రశ్నలు నా మనసులో చాలా మెదిలాయి. చాలా రోజులు అలాంటి ఆలోచనలతోనే సతమతమయ్యాను. రెండు సంవత్సరాల క్రితం నేను చివరికి మా అమ్మానాన్నలతో దీని గురించి మాట్లాడాను. దానికి వారు 'అవును, అది సినిమా కోసమే అయితే పర్వాలేదు' అని అన్నారు. అది విన్న తర్వాత నేను చాలా షాక్ అయ్యాను. ఆ తర్వాత నేను ఆలోచిస్తూనే ఉన్నాను. నేను వారితో ఎందుకు ముందుగా మాట్లాడలేదా? అని ఫీల్ అయ్యాను. చాలా ఆలోచనలు పెట్టుకొని దాని గురించి ప్రస్తావించడానికి కూడా నేను సిగ్గుపడ్డాను. కానీ వారు మాత్రం ఇది సినిమా కోసం కాబట్టి మాకు ఎటువంటి సమస్య లేదు నటించమని చెప్పారు. అందుకే అప్పటినుంచి ఎలాంటి పాత్రలైనా చేయాలని డిసైడ్ అయ్యాను. విభిన్న పాత్రలో నటించాలని ఉంది" అని చెప్పుకొచ్చింది.

## సాయితేజ్ పాన్ ఇండియా సినిమా



మెగాహీరో సాయితేజ్ నుంచి గత రెండేళ్లుగా ఎలాంటి సినిమా రాలేదు. 2023లో 'విరూపాక్ష'తో సక్సెస్ అందుకున్నప్పటికీ.. పవన్‌తో కలిసి నటించిన 'బ్రో' ఫ్లాప్ అయింది. మళ్లీ ఇన్నాళ్లకు 'సంబరాల ఏటిగట్టు' అనే మూవీతో రాబోతున్నాడు. సాయితేజ్ పుట్టినరోజు సందర్భంగా ఇప్పుడు గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయబోతున్నారు. గ్లింప్స్ బట్టి చూస్తే మాస్ యాక్షన్ మూవీ అని క్లారిటీ వచ్చింది. అయితే విజువల్స్ అన్నీ 'కేజీఎఫ్'లో నరాచీని గుర్తుచేసేలా కనిపించాయి. సాయితేజ్ బాడీ బిల్డింగ్ అంతా బాగానే ఉంది. గ్లింప్స్‌లోనూ కథ ఎలా ఉండబోతుందనే రివీల్ చేశారు. లెక్క ప్రకారం గత నెలలోనే సినిమా రిలీజ్ చేస్తామని చాన్నాళ్ల క్రితం ప్రకటించారు. కానీ షూటింగ్ ఇంకా జరుగుతూనే ఉంది. ఇప్పుడు కూడా గ్లింప్స్‌లో మూవీ రిలీజ్ డేట్ వేయలేదు. మరి ఈ ఏడాది తీసుకొస్తారా లేదంటే వచ్చే ఏడాది థియేటర్లలోకి మూవీ వస్తుందా అనేది చూడాలి?

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332